


షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 8 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 16 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 8 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 15 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-


## ఇరాన్ బోటులో డ్రగ్స్

- 700 కిలోల డ్రగ్స్‌తో పట్టుబడిన ఇరాన్ బోటు..
- 8 మంది ఇరాన్ జాతీయులను అరెస్ట్
- ఇండియన్ నేవీ, ఎన్సీబీ, యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) పోలీసులు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్
- భారత ప్రాదేశిక జలాల్లో అనుమానాస్పదంగా ఉన్న ఇరాన్ బోటులో డ్రగ్స్ ఉన్నట్లు నిఘా వర్గాల సమాచారం



## డెహ్రాడూన్‌లో భారీ రోడ్డు ప్రమాదం

- మందు పార్టీ తర్వాత వేగంగా కారులో స్టూడెంట్స్ ప్రయాణం..
- ప్రమాదంలో ఆరుగురు మృతి, రోడ్డుపై తెగిన తలలు
- రోడ్డుపై చెల్లాచెదురుగా శరీర భాగాలు
- మృతుల్లో ముగ్గురు యువతులు





### దేశంలోనే బెస్ట్ లిక్కర్ పాలసీ
## ఏపీలోనే ఉంది

- వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.18వేల కోట్ల దోపిడీ చేశారు
- లిక్కర్ రేట్లపై కమిటీ వేశాం
- మిగిలిన రాష్ట్రాల కంటే ఏపీలో లిక్కర్ రేట్లు తక్కువ
- జగన్ ప్రభుత్వ లిక్కర్ పాలసీపై ఇప్పటికే విజిలెన్స్ విచారణ పూర్తి అయిందని
- లిక్కర్ దోపిడీ వెనుక సూత్రధారులను బయటకు లాగుతాం
- మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి**

మద్యం పాలసీ విధానంపై ఏపీ శాసనమండలిలో ఇవాళ(శుక్రవారం) చర్చ జరిగింది. లిక్కర్ పాలసీని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తప్పుబట్టారు. దువ్వాడ శ్రీనుకు మంత్రి కొల్లు రవీంద్ర స్ట్రాంగ్ సమాధానం ఇచ్చారు. దేశంలోనే బెస్ట్ లిక్కర్ పాలసీ ఏపీలోనే ఉందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. వైసీపీ ప్రభుత్వ - మిగతా3లో

### స్కాముల కోసమే
# స్కీములు

- అనుకున్న దానికన్నా ఎక్కువే విధ్వంసం
- రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయింది
- అసమర్థ పాలన, అభివృద్ధి నిరోధక నిర్ణయాలు, ప్రజాసంపద దోపిడీ, పన్నుల బాదుడు, స్కాములు కోసమే స్కీములు తెచ్చారు
- అమరావతి నిర్మాణం ఆపారని.. బ్రాండ్‌ను దెబ్బతీశారు
- పోలవరాన్ని పూర్తిచేసి నదులు అనుసంధానం చేయాలి అంటే పట్టించుకోలేదు
- అమరావతి గొప్ప నగరంగా తయారుకాకుండా అడ్డుకున్నారు
- మాజీ సీఎం జగన్‌పై సీఎం చంద్రబాబు ఆగ్రహం



**అమరావతి**

ఏపీ అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ప్రజలు మహా ఉద్యమంలా మునుపెన్నడూ చూడాని చైతన్యంతో ఓట్లు వేశారన్నారు. 13.5శాతం గ్రోత్ గతంలో సాధించామని తెలిపారు. “2019లో ఒక్కఛాన్స్ అనేమాట చెప్పి అధికారంలోకి వచ్చారు.. నాకు నాలుగు అయిదు నెలలు పట్టింది. జరిగింది చూస్తే అనుకున్న దానికన్నా ఎక్కవ విధ్వంసం జరిగింది” అని తెలిపారు. జీవోలు పెట్టలేదని, సీఏజీకి కూడా లెక్కలు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో విభజన కన్నా ఈ అయిదు సంవత్సరాలు ఎక్కవ విధ్వంసం జరిగిందన్నారు. రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని చెప్పారు. అసమర్థ పాలన, అభివృద్ధి నిరోధక నిర్ణయాలు, ప్రజాసంపద దోపిడీ, పన్నుల బాదుడు, స్కాములు కోసమే స్కీములు తెచ్చారని విమర్శించారు. అమరావతి నిర్మాణం ఆపారని.. బ్రాండ్‌ను దెబ్బతీశారన్నారు. - మిగతా3లో



### ఆమెను రాష్ట్రపతిని చేయడం
## ఎన్డీఏ ప్రభుత్వ అదృష్టం

- ఓ ఆదివాసీ మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి గౌరవించింది
- పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా పనులను ప్రారంభించిన ఘనత ద్రౌపది ముర్మునదే
- ఆదివాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపు
- సమాజానికి దూరంగా నివసిస్తున్న ఆదివాసీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది
- బీహార్‌లో నిర్వహించిన ఓ సభలో ప్రధాని మోదీ

## సభకు రావొద్దంటే మానేస్తా...

- అసెంబ్లీలో జ్యోతుల నెహ్రూ వర్సెస్ డిప్యూటీ స్పీకర్ రఘురామ
- త్వరగా ప్రసంగాన్ని ముగించాలని సూచించిన ఉప సభాపతి
- తనను ప్రతిపక్షంగా చూడొద్దన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ
- కూర్చోమంటే కూర్చుంటానంటూ అసహనం
- ఫినిష్ చేయాలని మాత్రమే కోరానన్న రఘురామ










### పోసానికి బిగుస్తోన్న ఉచ్చు..
## ఏక్షణమైనా అరెస్ట్

- సినీ నటుడు పోసాని కృష్ణ మురళిపై వరుసగా కేసులు నమోదు
- తాజాగా పాడేరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపై సోషల్ మీడియాలో పోసాని అనుచిత వ్యాఖ్యలు

### మహారాష్ట్రకు
# డిప్యూటీ సీఎం

- ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఉపముఖ్యమంత్రి ప్రచారం
- మరట్వాడా, విదర్భ, పశ్చిమ మహారాష్ట్ర రీజియన్లలో ప్రచారం
- పవన్ కళ్యాణ్ ప్రచార షెడ్యూల్ ఖరారైంది.
- మహారాష్ట్ర పర్యటనపై బీజేపీ జాతీయ స్థాయి, మహారాష్ట్ర నాయకులు.. జనసేన నాయకులతో చర్చ



**అమరావతి**

డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రెండు రోజుల పాటు మహారాష్ట్రలో పర్యటించనున్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు డిప్యూటీ సీఎం అక్కడకు వెళ్లనున్నారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఉపముఖ్యమంత్రి ప్రచారం నిర్వహిస్తారు. ఈనెల 16, 17 తేదీల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. మరట్వాడా, విదర్భ, - మిగతా3లో

# పోసానికి బిగుస్తోన్న ఉచ్చు.. ఏక్షణమైనా అరెస్ట్

**అల్లూరి :** సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో కేసుల పర్వం కొనసాగుతోంది. వైసీపీ నాయకులు, సినీ నటుడు పోసాని కృష్ణ మురళిపై వరుసగా కేసులు నమోదు అవుతున్నాయి. తాజాగా పాడేరు పోలీస్‌స్టేషన్‌లో పోసానిపై కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే పోసానిపై ఏపీ వ్యాప్తంగా పదుల సంఖ్యలో కేసులు నమోదు కావడంతో ఉచ్చు బిగుస్తోంది. పోసానిని అరెస్ట్ చేయాలంటూ పలు డిమాండ్లు వినిపిస్తున్నాయి. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ప్రతిపక్ష పార్టీ అయి టీడీపీ, జనసేన నేతలపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు చేశారని.. అతడిని అరెస్ట్ చేయాలని కేసులు నమోదు అవుతున్నాయి. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపై సోషల్ మీడియాలో పోసాని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆయనపై ఫిర్యాదు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కరోజే పోసానిపై రాష్ట్ర వ్యాప్తంగా 22 కేసులు నమోదు అయ్యాయి. టీడీపీ, జనసేన నేతలు పోసాని వివిధ పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. వీటిలో ఐదుచోట్ల పోలీసులు కేసులు నమోదు చేశారు. అనంతపురంలో పోసాని దిష్టి బొమ్మను తెలుగు యువత, ఎస్సీ సెల్ నాయకులు



దహనం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను అసభ్యకరంగా దూషించారంటూ నమోదైన కేసులో విచారణకు హాజరు కావాలని పోసానికి రెండు, మూడు రోజుల్లో నోటీసులు జారీ చేస్తామని విజయవాడ భవానీపురం పోలీసులు తెలిపారు. అలాగే శ్రీకాకుళం పాతపట్నం పోలీస్‌స్టేషన్‌లో పోసానిపై శ్రీకాకుళం పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షుడు కలమట వెంకటరమణ ఫిర్యాదు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడుపై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేసినందు గాను పోసానిపై చర్యలు తీసుకోవాలని స్థానిక టీడీపీ నేతలు టెక్కలి పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎ.విజయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. అటు విజనగరంలోనూ పోసానిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు టీడీపీ నేతలు. కూటమి నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వారి మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడిన పోసానిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని టీడీపీ విజయనగరం ప్రధాన కార్యదర్శి ఐపీవీ రాజు ఆధ్వర్యంలో టీడీపీ నేతలు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హోం మంత్రి వంగలపూడి అనిత, ఐటీ మంత్రి నారా లోకేశ్, టీటీడీ చైర్మన్‌పై పోసాని కృష్ణ మురళి అసత్య ఆరోపణలు, పరుస పదజాలంతో మాట్లాడారని, రెచ్చగొట్టే వ్యాఖ్యలను చేసి వారి గౌరవానికి భంగం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రాజాం పోలీస్‌స్టేషన్‌లోనూ పోసానిపై కూటమి నేతలు ఫిర్యాదు చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా పోసాని అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.

# స్కాముల కోసమే స్కీములు

-మొదటిపేజీ తరువాయి

పోలవరాన్ని పూర్తిచేసి నదులు అనుసంధానం చేయాలి అంటే పట్టించుకోలేదన్నారు. ఏజెన్సీని మార్చి, ఆఫీసర్లను మార్చి రెండు సంవత్సరాలు పట్టించుకోలేదని.. దీంతో డయాఫ్రాం వాల్ కొట్టుకుపోయిందన్నారు. ప్రభుత్వ టెర్రరిజంతో ఉపాధి అవకాశాలు పోయాయన్నారు. విద్యుత్ రంగంలో లక్ష 29వేల కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని వెల్లడించారు. 9వేల కోట్లు కరెంటు వాడుకోకుండా వారికి బకాయిలు కట్టారన్నారు. 7. 25 పైసలు పెట్టి ఓపెన్ మార్కెట్‌లో కరెంట్ కొన్నారన్నారు. ఒక వ్యక్తి తప్పుడు విధానాలు ఎలా వెంటాడుతాయో దీనికి ఉదాహరణ అని అన్నారు. ఇసుకపైనా వ్యాపారం చేశారని.. దోపిడీ చేశారని ఆరోపించారు. రూ.30 వేల కోట్లు ఇసుకలో దోపిడీ చేశారన్నారు. మద్యంలో ఇలా కూడా చేయొచ్చు అని మొదటి సారి చూశానన్నారు. వీళ్లదే మ్యానుఫ్యాక్చరింగ్, వీరే రవాణా, వీరే అమ్మారన్నారు. మద్యం షాపుల్లో ఆన్‌లైన్ లేదని.. సాయంత్రానికి ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు రావాలన్నారు. మొన్నటి వరకూ సైకో బ్రాండ్ దొరికిందని... ఇప్పుడు అన్ని దొరుకుతున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**ఆనాటి మాట నిజమైంది..**

కూటమి ప్రభుత్వం 57 శాతం ఓట్లతో ఎన్నికల్లో విజయం సాధించామన్నారు. 1994 ఆర్థిక మంత్రిగా తాను చేసిన బడ్జెట్ ప్రసంగంలోని ప్రకటన 30 ఏళ్ల తర్వాత పరిస్థితులకు తగినట్టుగా నిజమైందన్నారు. ఇప్పుడు తెలంగాణా అగ్రస్థానంలో ఉందంటే దానికి కారణం టీడీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలని తెలిపారు. 2014లో రాష్ట్ర విభజన ఏపీకి తీవ్ర కష్టనష్టాలను మిగుల్చిందని.. కరెంటు ఛార్జీలు పెంచకుండా కొరత నుంచి మిగులు విద్యుత్ సాధించగలిగామన్నారు. రాజధాని కూడా లేకుండా ఉన్న రాష్ట్రానికి అమరావతి నిర్మాణం కోసం ప్రణాళికలు చేశామన్నారు. జీవోలు కూడా ఆన్‌లైన్‌లో లేకుండా గుట్టుగా పాలన చేశారని మండిపడ్డారు. రాజకీయాల్లోకి వచ్చి 45 ఏళు ్ల అయినా మాకు ఓ టీవీ,పత్రిక లేవని.. అవినీతి అక్రమాల కోసమే రాజకీయాల్లోకి వచ్చిన వారు.. వస్తూనే టీవీ, పత్రిక పెట్టుకుని పార్టీ పెట్టుకున్నారని విమర్శించారు. రైతు బజార్లు, తహసిల్దారు కార్యాలయాలను, హెల్త్ సెంటర్లను తాకట్టు పెట్టేశారన్నారు. మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టి 25 వేల కోట్ల అప్పులు తెచ్చారన్నారు.

**ప్రయోగాలతో విద్యా వ్యవస్థ నాశనం...**

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు కూడా వేయకుండా కేంద్ర పథకాలను నిర్వీర్యం చేశారని వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు రూ.4500 కోట్లతో 30 వేల పనులు సంక్రాంతికే పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెబుతున్నారన్నారు. జల్ జీవన్ మిషన్‌ను పూర్తిగా వినియోగించుకోకుండా నిలిపేశారని తెలిపారు. ఆ ప్రాజెక్టు ఉంటే ఇంటింటికీ కుళాయి వచ్చి సురక్షితమైన తాగునీరు అందరికీ అందేదన్నారు. ఉత్తర ప్రదేశ్ 1 లక్ష కోట్ల రూపాయలతో జల్ జీవన్ మిషన్‌తో తాగునీరు ఇస్తోందన్నారు. ప్రయోగాలతో విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ఇంగ్లీష్ మీడియం గురించి చెప్పి అందరినీ ఇబ్బంది పెట్టారని.. ఆయనే తొలిసారిగా ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టలేదన్నారు.

**ఏదీ దాచం**

గత ప్రభుత్వం చేసిన అప్పు రూ. 9,74,556 కోట్లుగా ఇప్పటికి తేలిందన్నారు. ఇప్పుడు తలసరి అప్పు 1.44 లక్షలుగా ఉందన్నారు. " మా ప్రభుత్వం ఏదీ దాచటం లేదు అందుకే అన్ని జీవోలనూ బహిర్గతం చేస్తున్నాం. గత ప్రభుత్వంలో దాచిపెట్టిన చీకటి జీవోలను కూడా ఆన్ లైన్‌లో పెడుతున్నాం. ఇసుక మేం ఉచితంగా ఇస్తే వైసీపీ టన్నుకు 475 రూపాయలు వసూలు చేసింది. వైసీపీ హయాంలో వ్యక్తిగత ఆదాయం పెరిగి రాష్ట్ర ఆదాయం కూడా తగ్గింది. వ్యవసాయంలో వృద్ధి టీడీపీ హయాంలో 16 శాతానికి పైగా ఉంటే వైసీపీ వచ్చాక 10 శాతానికి తగ్గింది. ఇలా అన్ని వ్యవస్థలూ కలిపి వృద్ధి రేటు 10.6 శాతానికి పడిపోయింది. ఐదేళ్ల కాలంలో 6.94 లక్షల కోట్ల మేర రాష్ట్ర ఆదాయం తగ్గిపోయింది. తలసరి ఆదాయంలో తెలంగాణాతో పోలిస్తే ఏపీ 1.14 లక్షల మేర తక్కువ ఉంది. అమరరాజా బ్యాటరీస్ లాంటి కంపెనీ ఏపీ నుంచి వెళ్లిపోయి హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టారు. ఏపీ అంటే అపనమ్మకం ఏర్పడి పరిశ్రమలు ఎవరూ రాలేదు. 25 వేల కేసుల్లో సీఎస్, ఆర్థిక శాఖ కార్యదర్శి ఇలా ప్రభుత్వ కార్యదర్శులు హైకోర్టులో చేతులు కట్టుకుని నిలబడాల్సిన పరిస్థితి. బటన్ నొక్కాలి కాబట్టి అప్పులు తెచ్చారు. ఒక విష వలయంలా అంతా మార్చేశారు. ఆ పరిస్థితుల్ని వివరించేందుకే 7 శ్వేతపత్రాలను విడుదల చేశాం" అని తెలిపారు.

**ఆ బాధ్యత శాసనసభ్యులు తీసుకోవాలి**

" రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. దాన్ని మళ్లీ పునర్నిర్మించేలా ప్రయత్నాలు చేస్తున్నాం. పరిశ్రమల్ని, పెట్టుబడుల్ని ఆకర్షించేందుకు ఆరు విధానాలు తీసుకువచ్చాం. పేదలు అన్నం తినే అన్నా క్యాంటీన్లను కూడా నిలిపేశారు. అందుకే 200కు పైగా క్యాంటీన్లను తిరిగి తెరిచాం. మద్యం, ఇసుక విధానాల్ని సక్రమంగా అమలు చేసే బాధ్యత శాసనసభ్యులు తీసుకోవాలి. రాజకీయ ముసుగులో నేరం చేస్తే వారి ముసుగు తీసేసి శాంతిభద్రతలు కాపాడతాం. 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నాం. కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరం ప్రాజెక్టులు పట్టాలు ఎక్కాయి. వంశధార -గోదావరి -పెన్నా నదుల అనుసంధానం ద్వారా కరవు లేకుండా చేస్తాం . ఉచిత గ్యాస్ సిలెండర్ నేరుగా ఇచ్చేలా కార్యాచరణ చేస్తున్నాం. ప్రజల భవిష్యత్ కోసమే పెట్టుబడుల్ని తీసుకువస్తున్నాం. అనుమానాలు వదిలేయాలని పారిశ్రామిక వేత్తలకు విజ్ఞప్తి చేస్తున్నాం. రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త ఉంది. అయినా చెత్త పన్ను వసూలు చేశారు. రాష్ట్రంలోని రహదారులపై ప్రతీ కిలోమీటరుకూ వందల సంఖ్యలో గుంతలు ఉన్నాయి. వాటిని పూర్తిగా మరమ్మత్తు చేసేందుకు నిధులు మంజూరు చేశాం. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు వస్తున్నాయి" అని వెల్లడించారు.

**అడవి పందుల మాదిరిగా...**

కల్లు గీతకార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు రిజర్వు చేసింది కూటమి ప్రభుత్వమే అని తెలిపారు. అర్చకులకు వేతనాలు పెంచాం, వేదవిద్య చదివిన విద్యార్థులకు నిరుద్యోగ భృతి ఇస్తున్నామన్నారు. ఒక వ్యక్తి అధికారంలో ఉండి చేసిన తప్పులకు ఇప్పుడు ప్రజలంతా ట్రూఅప్ కింద విద్యుత్ బిల్లులపై అదనపు చెల్లింపులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పుడు మళ్లీ ఆ వ్యవస్థను గాడిలో పెట్టామన్నారు. కక్షపూరిత రాజకీయాలతో ప్రజాస్వామ్యమే సిగ్గుపడేలా పోలీసు వ్యవస్థను వినియోగించారన్నారు. కరోనా సమయంలో మాస్కు ఇవ్వమని కోరిన సుధాకర్ అనే వైద్యుడ్ని వేధించి పిచ్చివాడిని చేశారని అన్నారు. ఆరు నెలల పాటు వివిధ శాఖల్లో తవ్వితే రూ. 9.74 వేల కోట్ల అప్పులు తేలాయని చెప్పారు. అడవి పందులు 10 శాతం పంటను తిని మిగతా 90 శాతం పంటను నాశనం చేస్తాయి. ఆ తరహాలోనే ఏపీలోనూ అన్ని వ్యవస్థలనూ ధ్వంసం చేశారు అంటూ విరుచుకుపడ్డారు. ప్రజలు నమ్మి ఓటేసినందుకు దుర్మార్గంగా పాలన చేశారన్నారు. సంపద సృష్టించేందుకు ఒక్క పనిని, ప్రాజెక్టును కూడా చేపట్టలేదని.. పెట్టుబడుల కోసం వస్తే పారిశ్రామిక వేత్తలను కూడా తరిమేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఏ ఆడబిడ్డ అవమానపడొద్దు..**

ఈసారి ఎన్డీఏ అధికారంలోకి రాకపోతే రాష్ట్రంలో ఉన్న ఆస్తులు అమ్ముకుని వెళ్లిపోవాలని చాలా మంది చెప్పారన్నారు. రూ.430 కోట్ల ప్రజాధనంతో రుషి కొండ ప్యాలెస్ కట్టేసుకున్నారని.. పర్యావరణ విధ్వంసం చేసి కుటుంబ సభ్యుల కోసం కూడా ప్యాలెస్‌లు, ఆఫీస్‌లు కట్టేశారన్నారు. ఎన్జీటీకి, హైకోర్టుకు, సుప్రీం కోర్టుకు కూడా వైసీపీ ప్రభుత్వం తప్పుడు సమాచారం ఇచ్చిందన్నారు. 700 కోట్లతో సర్వేరాళు ్ల, పుస్తకాలు సొంత బొమ్మలేసుకుని దుర్వినియోగం చేశారన్నారు. ఇప్పుడు ఆ బొమ్మలు తీయటానికి డబ్బులు ఖర్చు అవుతున్నాయని తెలిపారు. సోషల్ మీడియాలో సైకోలను కూడా తయారు చేశారని.. కన్న తల్లిపైన కూడా పోస్టులు పెట్టి ఆమె శీలాన్ని కూడా శంకించేలా సామాజిక మాధ్యమాల్లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్డీఏ నేతలు ఎవరూ ఆలాంటి అసభ్యకరమైన పోస్టులు పెట్టరన్నారు. రాష్ట్రంలో ఏ ఆడబిడ్డ అవమాన పడేందుకు వీల్లేదన్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన పోస్టులు పెట్టటం వ్యవస్థీకృత నేరంగా మారిపోయిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కాగా.. బడ్జెట్‌పై ప్రసంగం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఢిల్లీ వెళ్లేందుకు అసెంబ్లీ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో గన్నవరం ఎయిర్‌పోర్టుకు సీఎం బయలుదేరారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లనున్నారు. రేపు, ఎల్లుండి మహారాష్ట్రలో ఎన్డీఏ అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు.

# మహారాష్ట్రకు డిప్యూటీ సీఎం

-మొదటిపేజీ తరువాయి

పశ్చిమ మహారాష్ట్ర రీజియన్లలో ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ ప్రచార షెడ్యూల్ ఖరారైంది. పవన్ మహారాష్ట్ర పర్యటనపై బీజేపీ జాతీయ స్థాయి, మహారాష్ట్ర నాయకులు.. జనసేన నాయకులతో చర్చించారు. అనంతరం షెడ్యూల్ ఫిక్స్ అయ్యింది. రెండు రోజుల పాటు ప్రచారంలో భాగంగా ఐదు బహిరంగ సభల్లో, రెండు రోడ్ షోలలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారు.

మొదటి రోజు మరట్వాడా ప్రాంతంలోని నియోజకవర్గాల్లో పవన్ ప్రచారం చేయనున్నారు. 16వ తేదీన ఉదయం నాందేడ్ జిల్లా డెగ్లూర్ నియోజకవర్గంలో నిర్వహించే బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. అనంతరం అదే జిల్లాలో భోకర్ నియోజకవర్గానికి వెళ్తారు. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పాల్గొంటారు. మధ్యాహ్నం రెండు గంటలకు లాతూర్ చేరుకుంటారు. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. అదే రాత్రి ఆరు గంటలకు షోలాపూర్ నగరంలో రోడ్ షోలో పవన్ పాల్గొననున్నారు. మరునాడు (నవంబర్ 17) విదర్భ ప్రాంతానికి వెళ్లనున్నారు. ఆరోజు ఉదయం చంద్రపూర్ జిల్లాలోని బల్లార్ పూర్ పట్టణంలో నిర్వహించే బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి పాల్గొంటారు. సాయంత్రం పూణె కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించే రోడ్ షోలో పాల్గొంటారు. అనంతరం కస్బాపేట నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొని ఎన్డీఏ కూటమికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తారు. ఈ మేరకు జనసేన కార్యాలయం ఈరోజు (శుక్రవారం) ప్రెస్‌నోట్‌ను విడుదల చేసింది.



## వారంతా ఎన్టీఆర్-లక్ష్మీ పార్వతికి అత్యంత సన్నిహితులనేది దాచినా దాగని నిజం

**ఆసక్తికర ట్వీట్ చేసిన విజయసాయిరెడ్డి**

**పలువురు టీడీపీ సీనియర్లపై విమర్శలు**

**పుట్టుకతోనే చంద్రబాబుకు విధేయులమని చెప్పుకోవడం సిగ్గుచేటని వ్యాఖ్యలు**

వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుకు వీర విధేయుల్లో కొందరు 30 ఏళ్ల నాటి ఎన్టీఆర్–లక్ష్మీపార్వతికి అత్యంత సన్నిహితులనేది వాస్తవం అని పేర్కొన్నారు. ఇది చారిత్రక పరిణామం అని, దాచినా దాగని నిజం అని, మార్చలేని సత్యం అని అభివర్ణించారు. వీళ్లు 1994–96లో ఫిరాయింపు దారులు... ఆ విషయం ప్రజలకు, మీడియాకు గుర్తుండదనుకోవడం వారి అజ్ఞానం అని విజయసాయి విమర్శించారు. "వారంతా తాము పుట్టుకతోనే చంద్రబాబుకు విధేయుల మని చెప్పుకోవడం సిగ్గుచేటు. అంతేకాదు, ప్రజలను వంచించడం కూడా. వీళ్లలో గోరంట్ల బుచ్చయ్య చౌదరి, దాడి వీరభద్రరావు, మాకినేని పెదరత్తయ్య, ప్రతిభా భారతి, కళా వెంకటరావు, చింతకాయల అయ్యన్నపాత్రుడు, గాలి ముద్దుకృష్ణమనాయుడు, చిక్కాల రామచంద్రరావు, పరిటాల రవి, గాదె లింగప్ప, ముక్కు కాశిరెడ్డి, గౌతు శివాజీ, గద్దె బాబూరావు ఉన్నారు. ఇక ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచి బహిష్కరణకు గురైన వారిలో చంద్రబాబు, యనమల, అశోక్ గజపతిరాజు ఉన్నారు. వీళ్లలో 90 శాతం మంది... ఎన్టీఆర్ మరణించాక 1996 లోక్ సభ ఎన్నికల్లో టీడీపీ (లక్ష్మీపార్వతి వర్గం) ఒక్క సీటు కూడా గెలుచుకోకపోవడంతో గుట్టుచప్పుడు కాకుండా చంద్రబాబు పార్టీలో చేరారు. 1997–2004 మధ్య ఉమ్మడి ఏపీ టీడీపీ మంత్రివర్గం సభ్యులుగా... కొందరు ఎంపీలుగా... మరికొందరు పార్టీ పదవులు పొందరు. ఇది మాయని మచ్చ... చరిత్ర క్షమించదు" అంటూ విజయసాయిరెడ్డి తన ట్వీట్ లో వివరించారు.

## సభకు రావొద్దంటే మానేస్తా...

ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఇవాళ (శుక్రవారం) పంచాయతీ వ్యవస్థపై చర్చ జరుగుతున్న సమయంలో టీడీపీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. అప్పటికే కొంత సమయం నుంచి జ్యోతుల నెహ్రూ ప్రసంగిస్తుండగా కలగజేసుకున్న రఘురామ.. "నెహ్రూ గారు సభ్యులు చాలా అసహనంగా ఉన్నారు. అర్థం చేసుకోవాలి. ముగించండి" అని అన్నారు. సారీ... సారీ... కూర్చోమంటే కూర్చుంటా అని నెహ్రూ సమాధానం ఇచ్చారు. అయితే కూర్చోమని తాను అనడం లేదని, ప్రసంగాన్ని ముగించాలని మాత్రమే అంటున్నానని రఘురామ అన్నారు. ప్రతిస్పందించిన నెహ్రూ... తనను ప్రతిపక్షంగా చూడకండి అని అన్నారు. "నేను మాట్లాడడం మొదలుపెట్టి మూడు నిమిషాలు కూడా కాలేదు. అడ్డొస్తుంటే ఎలా! అధ్యక్షా మీతో వాదన నాకొద్దు. కూర్చోమంటే కూర్చుంటాను. నాకు ఇబ్బందేమీ లేదు. ఎందుకంటే ముందు మాట్లాడినవారెవరూ నా కంటే సీనియర్లు కాదు. వారికి ఇచ్చిన సమయం నాకు కూడా ఇవ్వాల్సిన బాధ్యత ఈ సభపై ఉంది. మీరు ఇస్తానంటే ఓకే. లేదంటే నేను కూర్చుంటాను. సభకు కూడా రావొద్దంటే మానేస్తాను" అని అన్నారు. స్పందించిన రఘురామ... "సార్... మీరు మాట్లాడడం మొదలుపెట్టి గడియారంలో 12 నిమిషాలు అయ్యింది. ఫినిష్ చేయమని అంటున్నాను అంతే" అని అన్నారు. అయితే పదికి పదిసార్లు తనను అడ్డుకోవడం చూస్తుంటే తనను ప్రతిపక్షంగా భావిస్తున్నట్టుగా ఉందని, అది సరికాదని నెహ్రూ తిరిగి రిప్లై ఇచ్చారు.

## దేశంలోనే బెస్ట్ లిక్కర్ పాలసీ ఏపీలోనే ఉంది

-మొదటిపేజీ తరువాయి

హయాంలో రూ.18వేల కోట్ల దోపిడీ చేశారని ఆరోపించారు. లిక్కర్ రేట్లపై కమిటీ వేశామని స్పష్టం చేశారు. మిగిలిన రాష్ట్రాల కంటే ఏపీలో లిక్కర్ రేట్లు తక్కువ అని చెప్పారు. జగన్ ప్రభుత్వ లిక్కర్ పాలసీపై ఇప్పటికే విజిలెన్స్ విచారణ పూర్తి అయిందని అన్నారు. సీబీ సీఐడీ విచారణ కూడా చేస్తామని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్‌లో భారీ దోపిడీ జరిగిందని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. లిక్కర్ దోపిడీ వెనుక సూత్రధారులను బయటకు లాగుతామని అన్నారు. లిక్కర్ స్కాంలో ఎవరున్నా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఏపీలో నూతన మద్యం పాలసీ అక్టోబర్ 16 నుంచి రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ అమల్లోకి వచ్చింది. ప్రతి మద్యం దుకాణంలోనూ డిజిటల్ పేమెంట్స్ జరిగేలా నిర్ణయం తీసుకుంది సర్కార్. జగన్ ప్రభుత్వ హయాంలో డిజిటల్ పేమెంట్లకు గండిపడగా.. కూటమి ప్రభుత్వం మాత్రం డిజిటల్ పేమెంట్లు అందుబాటులోకి తీసుకువచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి డిజిటర్ పేమెంట్లు గణనీయంగా పెరిగాయి. జూన్ నుంచి ప్రతినెలా 9 శాతం పెరిగాయి. డిజిటల్ పేమెంట్ పద్ధతిని అవలంభించడం ద్వారా మద్యం అమ్మకాల్లో పారదర్శకత పెరిగింది. దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ మొత్తంలో ఆదాయం లభించనుంది. రాష్ట్ర పరిపాలనకు ఆ నిధులు ఉపయోగపడనున్నాయి. ఇకపై ఏపీవ్యాప్తంగా అన్ని లిక్కర్ షాపుల్లోనూ నాణ్యమైన మద్యాన్ని ప్రభుత్వం సరఫరా చేయనుంది. అన్ని షాపుల్లోనూ ప్రీమియం బ్రాండ్స్ అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు మద్యం టెండర్ల ప్రక్రియ పారదర్శకంగా జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ప్రతి మద్యం దుకాణంలోనూ ఆన్‌లైన్ పేమెంట్స్ అందుబాటులోకి వచ్చాయి. లాటరీ ప్రక్రియ విజయవంతం అయ్యింది. అలాగే టెండర్ల కోసం విదేశాల నుంచి దరఖాస్తులు పోటెత్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా 3396 మద్యం దుకాణాలకు గాను 89882 దరఖాస్తులు వచ్చాయి.

**పారదర్శకంగా నూతన మద్యం పాలసీ**

ఆంధ్రప్రదేశ్‌లో నూతన మద్యం పాలసీ అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఏపీలోని 3,396 మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించగా.. రికార్డుస్థాయిలో 89,882 అప్లికేషన్లు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఒక్కో షాపునకు సగటున 25 మంది దరఖాస్తు చేశారని మంత్రి వెల్లడించారు. దీని ద్వారా ఏపీ ప్రభుత్వానికి రూ.1,798 కోట్ల ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. లాటరీ నిర్వహించి మద్యం షాపులు కేటాయించినట్లు మంత్రి చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో అక్టోబర్ 16 నుంచి నూతన మద్యం పాలసీ ద్వారా విక్రయాలు జరగనున్నట్లు వెల్లడించారు.

**జగన్ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు**

"దరఖాస్తుల స్వీకరణ, మద్యం షాపుల కేటాయింపు సజావుగా జరిగింది. ఇకపై ఏపీలో మద్యం విక్రయాల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు. ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు మాత్రమే లిక్కర్ అమ్మకాలు జరుగుతాయి. ఈ మేరకు ఎక్సైజ్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. కొత్త బ్రాండ్స్‌ను టెండర్ కమిటీ ద్వారా ఫైనల్ చేసి తీసుకుంటాం. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది" అని మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్ ఆర్థిక ఉగ్రవాది

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. రహదారులకు రూ.810 కోట్లు కూటమి ప్రభుత్వంలో కేటాయించినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఒకటో తేదీన ఉద్యోగులకు జీతం ఇవ్వడం మర్చిపోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులకు మేలు చేశామని ఉద్ఘాటించారు. అమరావతికి ఇచ్చిన రూ. 15వేల కోట్లు అప్పుగా తెచ్చామో, గ్రాంటా అనేది కేంద్ర ప్రభుత్వం చెబుతుందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఢిల్లీకి వెళ్లారంటే వారి వ్యక్తిగత కేసుల కోసమేనని ఆరోపించారు. రైల్వేజోన్‌కు త్వరలోనే భూమి పూజ చేయిస్తామని తెలిపారు. రూ. 55 వేల కోట్ల జాతీయ రహదారిని రెండున్నరేళ్లలో పూర్తిచేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం డివెల్యూషన్‌లో రూ. 5700 కోట్లు అధనంగా ఈసారి వచ్చిందని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు, మంత్రుల ప్రతి ఢిల్లీ పర్యటన ఏదో ఒక లబ్ధిని రాష్ట్రానికి కలుగ జేస్తోందని తెలిపారు. .

**ఆర్థిక పరిస్థితిని దిగజార్చారు**

"బడ్జెట్ పెట్టలేదు పెట్టలేదని పదేపదే వైసీపీ నేతలు అన్నారు. అసలు బడ్జెట్ పెట్టడానికి వీలు లేని విధంగా ఆర్థిక పరిస్థితిని మీరు దిగజార్చారు. జగన్ ప్రభుత్వ హయాంలో పాలసీలు రాష్ట్ర అభివృద్ధికి ప్రతికూలంగా పనిచేశాయి. అభివృద్ధి కోసం అప్పులు చేయాలి తప్ప సంక్షమం కోసం అప్పులు చేయడం సరికాదు. చంద్రబాబు నాయుడు అధికారంలో దిగిపోయిన రోజు అప్పులు రూ. 3 లక్షల 75 వేల కోట్లు. జగన్ ప్రభుత్వం దిగిపోయినప్పుడు ఉన్న అప్పులు రూ. 9లక్షల 70 వేల కోట్లు అంటే దాదాపు రూ.10 లక్షల కోట్లు. అప్పులు వివిధ పద్దుల కింద ఉంటాయి ఒకే చోట ఉండవు. తెచ్చిన ప్రతి రూపాయిలో 60శాతం మూలధన వ్యయంగా టీడీపీ హయాంలో పెట్టాం.



నూతన ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణ స్థల పరిశీలన

4

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# హరిహర క్షేత్రంలో భక్తిశ్రద్ధలతో శివ జ్వాల తోరణ వేడుకలు

**జ్వాల తోరణ పూజలు చేసిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, శిద్దా కుటుంబ సభ్యులు**

**జ్వాల తోరణం కార్యక్రమంలో పెద్ద ఎత్తున హాజరైన భక్తులు**

**శివ నామ స్మరణ తో కైలాశాన్ని తలపించిన శ్రీ హరిహర క్షేత్రం**

**కార్తీక పూర్ణమి దీపాలు వెలిగించిన మహిళా భక్తులు**



**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, నవంబర్ 15)**

కార్తీక పూర్ణమ సందర్భంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతులు, శిద్దా సుధీర్ కుమార్, శృతి దంపతులు శిద్దా పాండురంగారావు దంపతులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగిన జ్వాల తోరణ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక పూర్ణమి శుక్రవారం రాత్రి హరిహర క్షేత్రంలో జ్వాల తోరణ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, శిద్దా పెద్ద బాబు, శిద్దా సాయిబాబు, ,శిద్దా కుటుంబ సభ్యులు,సకల దీక్షా స్వాములు, మహిళలు జ్వాల తోరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని శ్రీ పార్వతి సమేత నగరేశ్వర స్వామి వారి దర్శనాలు చేసుకుని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.కార్తీక పూర్ణమి సందర్భంగా మహిళలు క్షేత్రంలో దీపాలు వెలిగించారు.దీప కాంతులతో శ్రీ హరిహర క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది,

(తరువాయి 4లో...)

# ఇళ్ళ నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**



**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, నవంబర్ 15)**

పేదలకు నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి గృహాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పొన్నలూరు మండలం పర్చూరివారిపాలెం గ్రామం వద్ద పేదలకు నిర్మిస్తున్న కాలనీను సందర్శించి గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ఈ గ్రామంలో మొత్తం 40 ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, అందులో 12 మంది లబ్దిదారులు తమ సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునుచున్నారని, 28 మందికి ప్రభుత్వ స్థలంలో ఇల్లు మంజూరు చేయడం జరిగిందని హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. మొత్తం 40 గృహాల్లో 20 ఇల్లు పూర్తి కాగా, బిలో బేస్మెంట్ స్థాయిలో 3, బేస్మెంట్ స్థాయిలో 13, రూఫ్ స్థాయిలో 3, రూఫ్ కాస్ట్ స్థాయిలో1 ఇల్లు ఉన్నాయని

4

# డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

**ఆటోలకు రూ.1.50 లక్షల జరిమానా**

**మోటార్ వాహనాల తనిఖీ అధికారి జయప్రకాష్**

**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, నవంబర్ 15)**

డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని మోటార్ వాహనాల తనిఖీ అధికారి జయప్రకాష్ అన్నారు. శుక్రవారం షణ్ముఖ వెలుగు దినపత్రికలో "రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యం - ప్రయాణికుల పాలిట శాపం" అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీని పై స్పందించిన ఉప రవాణాశాఖ కమిషనర్ సుశీల ఆదేశాల మేరకు అసిస్టెంట్ మోటార్ వాహనాల తనిఖీ అధికారి జయప్రకాష్ సరైన పత్రాలు లేని ఆటోలకు రూ.1,50,000లు జరిమానా విధించారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ ఆటోలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించినా, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ లేకుండా నడిపితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.






4


వెలుగు

రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యం

ప్రయాణికుల పాలిట శాపం

# రాగితీగ దొంగలు, గంజాయి విక్రేతలు అరెస్టు

**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 15)**

ట్రాన్స్‌ఫార్మర్‌లను పగలగొట్టి రాగి తీగలను దొంగతనం, గంజాయిను విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. దర్శి ప్రాంతంలో తరుచుగా ట్రాన్స్‌ఫార్మర్లను పగలగొట్టి అందులోని రాగి తీగలను దొంగతనం చేస్తున్న దొంగలను గుర్తించి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. దీంతో దర్శి డిఎస్పీ బి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది శుక్రవారం త్రిపురాంతకం సిఐ అస్సన్ వారి సిబ్బందితో కురిచేడు ఏరియాలో తిరుగుతున్న క్రమంలో వారికి అందిన సమాచారం మేరకు కురిచేడు రైల్వే స్టేషన్ సమీపంలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారన్నారు. వారి వద్ద నుంచి 1.50 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని పూర్తి స్థాయిలో విచారించారన్నారు. వారు తాళ్ళూరు, ముండ్లమూరు, దర్శి, కురిచేడు పోలీస్ స్టేషన్‌లలో జరిగిన ట్రాన్స్‌ఫార్మర్‌లను పగులగొట్టి అందులోని రాగి రాగి తీగను దొంగలించినట్లు ఒప్పుకున్నారన్నారు. ఆరు కేసులకు సంబందించిన సుమారు 16 కిలోల రాగి తీగను స్వాధీనం చేసుకోవటం జరిగిందన్నారు. ఇందులో పోలా జాన్సన్ గతంలో 13 ట్రాన్స్ ఫార్మర్ దొంగతనం కేసులో ముద్దాయిగా ఉండి తప్పించుకొని తిరుగుతున్నాడన్నారు. పోలా జాన్సన్, కుంచాల లింగేష్‌లు మరికొంత మంది స్నేహితులు జల్సాలకు, జూదాలకు అలవాటు పడి, సులభంగా డబ్బులు సంపాదించటానికి దొంగతనాలను ఎంచుకున్నారని తెలిపారు. ఆ క్రమంలో పోలా జాన్సన్, కుంచాల లింగేష్ లు మరికొంత మందితో కలసి గతంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్‌లను పగలగొట్టి అందులోని రాగి తీగను దొంగలించి ఉన్నారన్నారు. వారు దొంగలించిన రాగి తీగను గురునాధం, లాజర్‌కు, మరికొంత మందికి అమ్మేవారన్నారు. ఈ ముగ్గురు ముద్దాయిలు బాగా స్నేహంగా కలసి మెలసి తిరుగుతూ ఉంటారన్నారు. అందువలన పోలా జాన్సన్ మిగతా ఇద్దరితో కలసి వినుకొండ రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొని, దానిని దర్శి ఏరియాలలో అమ్ముకోవటానికి



(తరువాయి 4లో...)

# హరిహర క్షేత్రంలో భక్తిశ్రద్ధలతో శివ జ్వాల తోరణ వేడుకలు







శివ నామ స్మరణ భక్రులు స్వామీ వారి దర్శనం కోసం బారులు తీరారు. శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, శిద్దా పెద్ద బాబు, ఆలయంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు, శ్రీ పార్వతి సమేత నగరేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రంలో స్వామి వారికి, చండిహోమం, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు,విశేష పూజలు, మారేడు దళార్చన, విశేష పూల అలంకారాలు నగరేశ్వర స్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. కార్తీకపూర్ణమి పురస్కరించుకుని శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు, సకల దీక్ష స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేశారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులతో కలసి మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ, హరికృష్ణ శర్మ, హరి కుమారాచార్యులు, కృష్ణ శర్మ, భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

# ఇళ్ళ నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి





గృహ నిర్మాణ సంస్థ పి.డి, జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఇళ్ల నిర్మాణాలు పురోగతిపై హౌసింగ్ ప్రతి రోజు పర్యవేక్షణ చేయడంతో పాటు ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు స్టేజీ అప్డేషన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘంలో ఉన్న ప్రతి లబ్దిదారునికి 35 వేల రూపాయల డ్వాక్రా రుణం మంజూరయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. హౌసింగ్ లబ్దిదారులు డ్వాక్రా గ్రూపులో లేకపోతే కొత్త గ్రూపు ఫామ్ చేసి ప్రతి ఒక్కరూ గ్రూపులో ఉండేటట్లు చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణాలతో పాటు కాలనీల్లో విద్యుత్, సైడు కాలువలు, త్రాగునీరు, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, కొంతమంది గృహాల లబ్దిదారులతో ముఖాముఖి మాట్లాడారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. తాము గృహ నిర్మాణ సామాగ్రి తెచ్చుకునేందుకు సరైన రహదారి లేక కొంత ఇబ్బంది పడుతున్నామని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ రహదారి ఏర్పాటు చేసి వారికి సామాగ్రి తెచ్చుకునేందుకు వీలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కేశవర్ధన్‌రెడ్డి, ఎంపిడిఓ సుజాత, తహశీల్దార్ పుల్లారావు, హౌసింగ్ డిఈ సత్యనారాయణ, వివిధ శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణ స్థల పరిశీలన

**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, నవంబర్ 15)**

పొన్నలూరు మండలం సంగమేశ్వరం వద్ద నూతనంగా ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించేందుకు నిర్దేశించిన ప్రతిపాదిత ప్రదేశాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన మ్యాప్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి నివేదికను అందచేయాలని జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్స్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ డిఈ కరిముల్లా, తహశీల్దార్ పుల్లారావు, ఎంపిడిఓ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# రాగితీగ దొంగలు, గంజాయి విక్రేతలు అరెస్టు

కురిచేడు రైల్వే స్టేషన్ నుండి ఊర్లోకి వస్తుండగా సమాచారకులను ఏర్పరచుకుని త్రిపురాంతకం సిఐ అస్సన్ చాకచక్యంగా వారిని పట్టుకుని, వారి వద్ద నుండి సుమారు 1.5 కిలోల గంజాయిని, సుమారు 16 కిలోల రాగి తీగను స్వాధీనం చేసుకున్నారన్నారు. దొంగలను పట్టుకోవడంలో కృషి చేసిన త్రిపురాంతకం సిఐ అసన్, తాళ్ళూరు ఎస్ఐ మల్లిఖార్జున, ఏఎస్ఐ మోహన్‌రావు, హెడ్ కానిస్టేబుల్ విగ్నేష్, కానిస్టేబుల్ నారాయణరెడ్డిలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# భూముల పై రీ సర్వే అనేది ఒక స్కాం

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 15)**




భూముల పై గత ప్రభుత్వం జరిపిన రీ సర్వే అనేది ఓ స్కాం అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన భూ సర్వేలలో రీ సర్వే అనే కార్యక్రమం, బూరి సర్వే అనే పేరుతో అమాయక ప్రజల యొక్క భూములను తగ్గించి వేసి ఆ రాళ్ల మీద వైయస్సార్ జగనన్న భూ రక్ష అనే పేరు కొంపలు ముంచే కార్యక్రమానికి ఆయన పెట్టిన పేరని చెప్పారు. అలాగే వాళ్ళు ఇచ్చే కార్టూన్ మీద కూడా జగన్ ఫోటో ఉండడం మా తాతలుగా ఇచ్చినటువంటి భూ రికార్డుల మీద ఆయన ఫోటో ఉండడం దారుణమన్నారు. టైటిలింగ్ యాక్ట్ గురించిని క్షుణ్ణంగా చదివానన్నారు. మా తాతల నుండి భూ ఆస్తులను నేను గవర్నమెంట్ ద్వారా పెట్టి ఒక రిటైర్డ్ ఆర్టీవో దానిని క్షుణ్ణంగా పరిశీలించడం, వాళ్ల దగ్గరికి వెళ్లి మన పట్టాలను మనమే అవి మనమే అని నిర్ధారణ చేసుకోవడం అనేది ఎంతో దారుణం అని చెప్పారు.

# నాగదేవత హెూమంలో పాల్గొన్న దారపనేని

**(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 15)**

మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు సతీసమేతంగా కాకొల్లు వారి పల్లె గ్రామంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా నాగర్పమ్మ దేవస్థానంలో నాగదేవత హెూమం కార్యక్రమం వేద పండితులు వితపు కుమారస్వామి సారధ్యంలో ఘనంగా నిర్వహించారు. నాగదేవత హెూమం కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నాగదేవతను దర్శించుకుని, కాకొల్లు నాగేశ్వరరావు, సోదరుడు కొండప నాయుడు లకు పట్టు వస్త్రాలు బహుకరించారు. నాగదేవత హెూమం కార్యక్రమాన్ని ఎంతో దిగ్విజయంగా నిర్వహించిన వేద పండితులు వితపు కుమారస్వామిని దారపనేని చంద్రశేఖర్, కాకొల్లు నాగేశ్వరరావు లు దుశ్యాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి జయరామిరెడ్డి, చంద్ర ఉమామహేశ్వరరావు, వడ్లమూడి నాగేంద్ర, కె వి ఆర్, కాకర్ల వారి కుటుంబ సభ్యులు, గొడుగులూరి వారి కుటుంబ సభ్యులు,మన్నం వారి కుటుంబ సభ్యులు, దుగ్గినేని వారి కుటుంబ సభ్యులు, సంధి రెడ్డి వారి కుటుంబ సభ్యులు, ధనియాల వారి కుటుంబ సభ్యులు, రాయవరపు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింట సర్వేలో సచివాలయ సిబ్బంది బిజీ





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 15)**

సచివాలయ ఉద్యోగులు మళ్లీ బిజీ అయ్యారు.. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందించి.. అందరి మన్ననలు పొందిన వాళ్లు.. ఈ ప్రభుత్వంలో పించన్ల పంపిణీతో పాటు.. ఇంటింటి సర్వేలు నిర్వహిస్తున్నారు.. కమీషనర్ సూర్య తేజ ఆదేశాల మేరకు 47వ డివిజన్ సచివాలయ ఉద్యోగులు అనూష ,నాగలక్ష్మి పద్మలు జియోట్యాగింగ్ నిర్వహిస్తున్నారు.. ప్రతి ఇంటికి వెళ్లి వారి వివరాలు సేకరిస్తున్నారు.. అనంతరం ఈకేవైసీ చేస్తున్నారు..

# భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 15)**

అనుమానంతో భార్యను దారుణంగా హత్య చేసిన ఘటంలో శుక్రవారం నిందితుడిని అరెస్టు చేసినట్లు కావలి డిఎస్పి శ్రీధర్ తెలిపారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేటకు చెందిన జల చిత్ర దత్తాద్రి తన భార్యను ఈనెల 12వ తేదీ రాత్రి కత్తితో దారుణంగా పొడిచి చంపారు. దీంతో ఆమె మృతి చెందింది. తన భార్యను అక్రమ సంబంధం పెట్టుకున్నంత నెపంతోనే తాను హత్య చేసినట్లు నిందితుడు పేర్కొన్నారని కావలి డిఎస్పీ తెలిపారు. దీంతో ఆయన్ని అరెస్టు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు




# రూ.12 లక్షల విలువైన 17 బైకులు రికవరీ

## దొంగలను అరెస్టు చేసిన ప్రకాశం పోలీసులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 15)**



రూ.12 లక్షల విలువైన 17 బైకులను రికవరీ చేసి దొంగలను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ కేసు వివరాలు వెల్లడించారు. ఇటీవల కాలంలో దర్శి, చుట్టు పక్కల ఏరియాలలో మోటారు సైకిళ్ళు దొంగతనం జరుగుతున్న క్రమంలో జిల్లా ఎస్పీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎలాగైనా ఛేదించాలని ఆదేశాలిచ్చారు. దర్శి డిఎస్పీ లక్ష్మీ నారాయణ పర్యవేక్షణలో దర్శి సిఐ వై రామారావు ఆధ్వర్యంలో పోలీసులకు అందిన సమాచారంతో దర్శి ఎస్ఐ మురళి వారి సిబ్బందితో కలిసి పోతవరం గ్రామ శివారులో శుక్రవారం వాహనాలు తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా 2 బైకుల పై వెళ్తున్న నలుగురు వ్యక్తులను ఆపి వారిని విచారించడం జరిగిందన్నారు. వారి వద్ద ఉన్న 2 బైకులు దర్శి పోలీస్ స్టేషన్ ఏరియాలో దొంగిలించబడిన వాహనాలుగా గుర్తించి వారిని పూర్తి స్థాయిలో విచారించగా ఆ నలుగురు గతంలో చేసిన బైకు దొంగతనాలన్నింటినీ ఒప్పుకొన్నారని తెలిపారు. దర్శి పోలీస్ స్టేషన్ ఏరియాలో 7 బైకులు, కనిగిరి, పొదిలి, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలలో కూడా 10 బైకులను దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారన్నారు. వాటన్నిటినీ దేవవరం గ్రామస్థుడు గోపి అనే బైక్ మెకానిక్‌కు అమ్మినట్లు చెప్పారన్నారు. వెంటనే దర్శి ఎస్ఐ మురళి ఆ నాలుగురిని అదుపులోకి తీసుకొని సదరు బైక్ మెకానిక్ గోపి వద్ద నుండి 15 బైకులను స్వాదీనం చేసుకొని మొత్తం 5 మంది ముద్దాయిలు అంకాల శ్రీను, కప్పల పవన్, కప్పల భవాని శివ శంకర్, బండారు శ్రీహరి, గుంజ గోపిలను శుక్రవారం మధ్యాహ్నం అరెస్టు చేసి రూ.12 లక్షల విలువ చేసే 17 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బైక్ దొంగతనం కేసులను ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేధించిన దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, దర్శి సిఐ వై రామారావు, ఎస్ఐ మురళి, ఏఎస్ఐ రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ శివ శంకర్, పీసీలు మహేష్, గిరిలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# క్రీడాకారిణికి ప్రత్యేక అభినందనలు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)**




విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. ఒంగోలులో గత సంవత్సరం డిసెంబర్‌లో జరిగిన తైక్వాండో బ్లాక్ బెల్ట్ పోటీల్లో 1వ డాన్ బ్లాక్ బెల్ట్ విభాగంలో బంగారు పతాకాన్ని సాధించిన ఒంగోలుకు చెందిన షేక్ సమీరాను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో బంగారు పథకాన్ని సాధించడం గర్వించదగ్గ విషయమని, భవిష్యత్తులో మరింత మంచి నైపుణ్యాన్ని కనబర్చి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని, కష్టపడి ఆడితే క్రీడల్లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. క్రీడలతో పాటు విద్యలో రాణించాలని, కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడ ముఖ్యమేనని అభిప్రాయపడ్డారు.

# ఇళ్ల స్థలాల కై సచివాలయాల వద్ద ధర్నా

## సిపిఐ పిలుపు



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, నవంబర్ 15)

ఈ నెల 18వ తేదీన సోమవారం పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు. పట్టణాలలో రెండు సెంట్లు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు పక్కా ఇళ్లకు ప్రభుత్వం మంజూరు చేయాలని. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సచివాలయాల వద్ద ధర్నా వ్యక్తిగత అర్జీలు సమర్పణ పోరాట కార్యక్రమాన్ని పిలుపునివ్వడం జరిగింది. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం లోని వరదయ్యపాలెం మండల కేంద్రంలోనిఆర్టీసీ బస్టాండ్ వద్ద పై కార్యక్రమం కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యవేడు నియోజకవర్గం కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పేదలకు గ్రామాలలో ఒకటిన్నర సెంటు పట్టణాలలో ఒక సెంటు ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగింది. ఆ ఇంటి స్థలాలు కూడా గ్రామాలకు పట్టణాలకు సుదూర ప్రాంతాల్లో నివాసయోగ్యం కానీ స్థలాల్లో ఇవ్వడం జరిగింది ఇప్పటికి చాలామంది పేదలకు ఎల్లల స్థలాలు చూపించలేదుని చిన్ని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే ఒక సెంటు ఒకటిన్నర సెంటు ఇంటి స్థలం పేదలకు నివాసానికి ఏమాత్రం సరిపోదని అలాగే గృహ నిర్మాణానికి కేవలం 1,80,000తో బేస్ మట్టం కూడా వేయలేని పరిస్థితుల్లో ఇసుక కంకర సిమెంట్ ఇతర సామాగ్రి ధరలు ఉన్నాయని ఆయన తెలిపారు.ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో మేం అధికారానికి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలు మూడు సెంట్లు పేదలకు స్థలాలు ఇస్తానని హామీ ఇచ్చారు. గృహ నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేస్తానని ఇసక ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చారు. చిన్నిరాజు డిమాండ్ చేశారు అలాగే పేదల ఇల్లు నిర్మిస్తున్న చోట రోడ్లు విద్యుత్ తాగునీరు డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తా ఉందని తెలిపారు. ప్రభుత్వమే ఇల్లు నిర్మించుకునే వారికి ఇనుము తదితర సామాగ్రిని సరఫరా చేయాలని అలాగే పక్కా గృహానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని చిన్ని రాజ్ డిమాండ్ చేశారు. కోర్కెల సాధనకు నవంబర్ నెల 18వ తేదీ సోమవారం సచివాలయాల వద్ద జరుగుతున్న ధర్నా వ్యక్తిగత అర్జీలు సమర్పణ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని చిన్ని రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బుర్ర చంద్రశేఖర్, వరదయ్యపాలెం మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు దొడ్డి సిద్దులయ్య, సిపిఐ మండల కార్యదర్శి కాతారి తరుణ్ కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు నాగార్జున, మురళి, సిపిఐ నాయకులు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# రోడ్డుకు మరమ్మత్తులు చేసిన అధికారులు



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, నవంబర్ 15)

చేజర్ల మండలంలోని టీకే పాడు సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డును పంచాయతీరాజ్ సంబంధించి వారు త్రాగునీటి కులాయి కోసం త్రవ్వేసి అనంతరం తూతూ మంత్రంగా బూడ్చి వేశారు. అయితే కార్తీక పౌర్ణమి కావడంతో కోటి తీర్థం వచ్చిన భక్తులు సంబంధించిన వాహనాలు ఈ ప్రదేశంలో ఇరుక్కుపోతున్నాయి. దీనివల్ల ప్రశాంతంగా ఆలయాలకు రావాలనుకున్న భక్తులు ప్రశాంతత కరువైందని అధికారుల పై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఈ వార్త రావడంతో ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రోడ్డు దగ్గర ఆర్ అండ్ బి అధికారులు మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా వాహనాదారులు ఆనందపడ్డారు.

# భైరవకోనలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బోయల్ల

(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 15)

భైరవకోనలో కార్తీక పౌర్ణమి రోజు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరికూటి హనుమంతరావు, జయరెడ్డి పాల్గొన్నారు.

# శివాలయంలో బెల్లంకొండ శ్రీనివాసరావు దంపతుల ప్రత్యేక పూజా కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 15)

శుక్రవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని స్థానిక శ్రీ నిర్మ మహేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాధవి దంపతులు, విశ్రాంత ఇంజనీర్ మాకినేని నరసయ్య పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన షేక్ రసూల్ మహమ్మద్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 15)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ ని కలిసిన వారిలో నీకు తోడుగా 3వ వార్డు కన్వీనర్ షేక్ బుజ్జి, తదితరులు ఉన్నారు.

# గునుపూడి భాస్కర్ దంపతుల ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 15)

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాధవి దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. పొదిలి శ్రీ పార్వతిదేవి సమేత నిర్మామహేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా మహాదేవుడికి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలందరూ, పొదిలి పట్టణ, మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఆ పరమేశ్వరుని కార్తీక పౌర్ణమి సందర్భంగా మనసారా కోరుకున్నటు . అనంతరం శివాలయంలో 5000 వేలకు మంది పైగా భక్తుల అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమని గునుపూడి భాస్కర్ అన్నారు.

# పిల్లల హక్కులను గుర్తిద్దాం

### పిల్లలకు హక్కులు అందేలా చేద్దాం

### తాసిల్దార్ రమణారావు, అసిస్టెంట్ జిసిడిఓ పి లావణ్య



(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 15)

బాలల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు 2 వ రోజు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ప్రిన్సిపాల్ కే సజన అధ్యక్షతన శుక్రవారం స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహసిల్దార్ రమణారావు మాట్లాడుతూ విద్యాహక్కు, బాలలకు జీవించే హక్కు, దోపిడీ హింస నుంచి రక్షణ పొందే హక్కు, స్వేచ్ఛగా మాట్లాడే హక్కు, వైకల్యం ఇతర విపత్కర పరిస్థితులలో ప్రత్యేక రక్షణ హక్కు, పిల్లల హక్కులు అనేవి అన్ని దేశాలు అంగీకరించి ఐక్యరాజ్యసమితి వదంబడికలో నిర్ణయించుకుని రాజ్యాంగబద్ధంగా నిర్ణయించుకున్న హక్కులు అన్నారు. పెద్దలకు హక్కులు ఉన్నట్లే పిల్లలకు హక్కులు ఉంటాయి అన్నారు. పిల్లలకు ఉండే హక్కులు వాళ్ళకి అనేక రకాలుగా మేలు చేస్తాయన్నారు. వాళ్ల సంపూర్ణ ఎదుగుదలకు సహాయపడతాయన్నారు. హక్కులు పిల్లలకి అందినప్పుడే వాళ్లు ప్రయోజనకారులుగా ఎదుగుతారన్నారు. అర్థవంతమైన ఆరోగ్యకరమైన రేపటి సమాజానికి పునాదులు అవుతాయని అన్నారు. బడిలో లైంగిక హింస జరిగిన లేదా హక్కులను ఈ రకంగానైనా భంగం కలిగిన హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి ఫోన్ చేయాలన్నారు. అసిస్టెంట్ జి సి డి ఓ పచ్చా .లావణ్య మాట్లాడుతూ బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాలికలకు సంవత్సరాలు బాలురకు ఏండ్లు నిండిన తర్వాతనే పెళ్లి చేయాలని అంతకన్నా ముందు చేస్తే అది బాల్య వివాహం అవుతుందని చట్టం దృష్టిలో అది నేరమని అన్నారు. బాలివాహం చేసుకున్న వారికి లక్ష రూపాయలు జరిమానా రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందన్నారు. బాల్యవాహం చేసిన తల్లిదండ్రులు పురోహితులు, భజంత్రీలు ప్రోత్సహించిన చుట్టాలు అందరూ ఈ చట్టం ప్రకారం నేరస్థులు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ గోళ్ల పద్మజ, ఉపాధ్యాయునిలు, అంగన్వాడి కార్యకర్తలు, చక్రాల, రామసుబ్బులు, వాణి, అమల, పార్వతి, రమిజ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దగుమాటి వెంకటకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 15)

కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎన్డీఏ కూటమి అభ్యర్థి దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు కావలి పట్టణంలో నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్‌లో అన్నదాన కార్యక్రమం అలాగే ప్రభుత్వ వైద్యశాలలో రక్తదానం ఏర్పాటు చేసి పెద్ద సంఖ్యలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజలకు, పేదవారికి అత్యంతగా ఉపయోగపడేది, ప్రాణాలు నిలబెట్టేది రక్తమే కాగా, మనిషికి ఎంతో విలువైనది రక్తం, మహనీయుడు పుట్టినరోజున ఆయన ఇచ్చిన స్ఫూర్తి మేరకు ఈ రక్తదాన కార్యక్రమం ఎన్డీఏ గవర్నమెంట్ మూడు పార్టీల కలిశాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన టిడిపి నాయకులు మధుబాబు, సీనియర్ నాయకులు కిషోర్ బిజెపి నాయకులు బ్రహ్మానందం బొబ్బ హరి ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.







# ఉత్తమ చదువులతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 15)

విద్యార్థులు ఉత్తమ చదువులతో ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజంలో నలుగురికి ఆదర్శంగా నిలివాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల పరిధిలో వివిధ కళాశాలు, పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతగా నిలిచిన పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ పరిధిలోని కెజిబివి (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం), జూనియర్ కాలేజీలో చదువుతున్న బి వెంకటమ్మకి శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నగదు బహుమతిని అందజేశారు. విద్యార్థులకు సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో మొదటి విజేతగా నిలిచిన బి వెంకటమ్మ ప్రథమ బహుమతికి రూ.5 వేలు నగదు బహుకరించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వ్యాసరచన పోటీల్లో వెంకటమ్మ చాలా అద్భుతంగా రాసిందని కొనియాడారు. వెంకటమ్మ యొక్క చదువు వివరాలు, కుటుంబ నేపథ్యం, అలవాట్లు మొదలైన అంశాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. కేవలం చదువే కాక చదువుతో పాటు క్రీడలు, ఇతర మంచి అలవాట్లను అభివృద్ధి చేసుకొని, ప్రముఖుల జీవిత చరిత్రలకు సంబంధించిన పుస్తకాలను చదువుతూ వారి స్ఫూర్తిని మనలో నింపుకుని భవిష్యత్తును బంగారుమయంగా మార్చుకోవాలని సూచించారు. పోలీసు అమరవీరులకు నివాళిగా, వారి త్యాగాలను యువతకు పరిచయం చేయడం కోసం చేపడుతున్న ప్రేరణాత్మక కార్యక్రమాల్లో వ్యాసరచన పోటీలు ఒకటి అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం యొక్క స్టాఫ్ నర్స్ బి విజయలక్ష్మి పాల్గొన్నారు.

# న్యాయం న్యాయం చేయండంటూ ఎస్పీకి వేడుకోలు

### రైస్ మిల్ ఓనర్ మద్దినేని వీరేంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 15)

తన రైస్ మిల్ తో సహా ఆక్వా మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను కబ్జా చేసేందుకు యత్నించి తనపై హత్యాయత్నానికి పాల్పడ్డ నిందితులపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇందుకూరుపేట మండలం, ఆదెమ్మ సత్రంకు చెందిన మద్దినేని రవీంద్ర బాబు కోరారు. శుక్రవారం నెల్లూరులోని జర్నలిస్టు భవన్‌లో రవీంద్రబాబు విలేకరులు సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆదెమ్మ సత్రంలో తనకు శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్ తో సహా సవ్య ఆక్వా మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఉందని పేర్కొన్నారు. గత నాలుగేళ్లుగా అదే ప్రాంతానికి చెందిన శ్రీధర్, సత్యం నాయుడు, కాసా మధునాయుడు, రాజేష్, మౌర్య అనే వారు తన రైస్ మిల్లును, ఆక్వా మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈనెల 10వ తేదీనా తాను రైస్ మిల్లులో పురుగుల మందు కొడుతుండగా పై వ్యక్తులు అడ్డుకుని తనపై దాడి చేయడంతో పాటూ హత్యాయత్నానికి పాల్పడ్డారని వెల్లడించారు. ప్రాణ భయంతో తాను తప్పించుకుని ఇందుకూరుపేట పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసి వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లానన్నారు. తనపై హత్యాయత్నం చేసిన వ్యక్తులపై ఇప్పటి వరకూ పోలీసులు కేసు నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం పోలీసులు స్పందించి వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే తన ఆస్తులకు రక్షణ కల్పించాలని వేడుకున్నారు.

షణ్ముఖ వెలుగు

ePaper
www.shanmukhavelugu.com



# వైభవంగా గణేష్ ఘాట్ వద్ద మహా కార్తీక దీపోత్సవ వేడుకలు









(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 15)

నెల్లూరు రూరల్ పరిధిలోని వినాయక ఘాట్ పక్కన టిడిపి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని వైభవంగా మహా కార్తీక దీపోత్సవం నిర్వహించారు. భక్తులు తండోపతండాలుగా వచ్చి స్వామివారి కృపాకటాక్షాలు అందుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ మహా కార్తీక దీపోత్సవం నెల్లూరు గ్రామ దేవత ఇరుకలలో పరమేశ్వరి పాదాల చెంత గణేష్ ఘాట్లో ఈరోజు ఉత్సవాల ఆధ్యాత్మిక వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా ప్రారంభం అయ్యాయన్నారు. సాయంకాలం ఐదు గంటలకి వేలాది మంది మహిళలు ఆధ్యాత్మిక భావనలతో హరహర మహాదేవ్ శంభో శంకర అంటూ శోభాయాత్ర ఆరు గంటలకి హరిద్వార్ నుంచి విచ్చేసిన అర్చకులు చేత పవిత్ర గంగా హారతి ఏడు గంటలకి 128 కలశాలతో శివకృతి, అదే విధంగా పవిత్ర గంగాజలంతో సహా దేశంలో ఉండే అన్ని నదీ జలాల్ని డ్రోన్ల ద్వారా సంప్రోక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నెల్లూరు నగరంలో ఉండే ప్రజలకే కాకుండా నెల్లూరు జిల్లాలో ఉండే భక్తజనులందరూ కుటుంబ సమేతంగా గణేష్ ఘాట్ విచ్చేసి శివుడికి మీ చేతులతో మీరే అభిషేకం చేసుకుని గంగాహారతి, శివకృతి కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు. ఆ కార్యక్రమాల అనంతరం భగవద్గీత ఉపన్యాసకులు, ప్రవచనకర్త గంగాధర్ శాస్త్రి ప్రవచనాలు వినేందుకు కుటుంబసమేతంగా హాజరు కావాలని ఆయన కోరారు. సింహపురి కార్తీకదీపం సమితి అనేక సంవత్సరాలుగా తలపెట్టిన ఈ కార్యక్రమం దేవుడు దయవల్ల అన్ని రకాలుగా విజయవంతం అవుతుందన్నారు. ప్రతి ఏడాది కూడా రెట్టించిన ఉత్సాహంతో జిల్లాలో ఉండే భక్తజనులందరు విచ్చేస్తున్నారన్నారు. సింహపురి కార్తీక దీపోత్సవ సమితిని మనస్ఫూర్తిగా అభినందించారు. జిల్లాలోని భక్తులందరూ మహాశివుని నామస్మరణాన్ని స్మరిస్తూ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## హెచ్ఐవితో జీవించే వారికి షుగర్, బీ పీ పరీక్షలు తప్పనిసరి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 15)

హెచ్ఐవి తో జీవిస్తూ ఏ ఆర్ టీ మందులు వాడేవారికి షుగర్, బీ పీ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని స్థానిక మాచర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరనెంట్ డాక్టర్ ఉదయబాను తెలిపారు. స్థానిక మాచర్ల లింక్ ఏ ఆర్ టీ సెంటర్ నందు నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, నాన్ కమ్యూనికబుల్ డిసీజ్, సి డి సి, పెప్ఫార్, మరియు షేర్ ఇండియా సహకారంతో షుగర్, బీ పీ పరీక్షలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ షుగర్, బీపీ స్థితి తెలుసుకోవడం ద్వారా సకాలంలో మందులు వాడి దుష్ప్రభావాలను నివారించవచ్చని డాక్టర్ ఉదయబాను తెలిపారు. ప్రభుత్వం అందరికీ వైద్యం అందించాలనే ఉద్దేశంతో అన్ని సేవాలు ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జానీ భాష మాట్లాడుతూ ప్రతి నెల 15వ తేదీ వైరల్ లోడ్ పరీక్షతో పాటు బీ పీ మరియు షుగర్ పరీక్షలు జరుపబడుతుందని, అదే విధంగా ప్రతిరోజూ పరీక్షలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజూ క్రమం తప్పకుండా ఏ ఆర్ టీ మందులు వాడడం ద్వారా శరీరంలో వైరస్ ను అదుపులో వుంచుకోవచ్చని తెలిపారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి షుగర్ మరియు బీ పీ పరీక్షలు చేయించుకోవాలి అని, షుగర్, బీపీ పరీక్షలు చేసే విధానాన్ని ఆయన తెలియజేశారు. 50 మందికి వైరల్ లోడ్ తోపాటు షుగర్ బీ పీ పరీక్షలు చేసారు. కార్యక్రమంలో షేర్ ఇండియా ప్రాజెక్టు ఆఫీసర్ రత్న కుమార్, కౌన్సిలర్ శ్రీనివాసరావు, స్టాఫ్ నర్సు రాణి,రీడ్స్ సీ ఎస్ సీ పీ సి గౌస్, రీడ్ టీ ఐ సిబ్బంది మౌలాబీ , వై ఆర్ జి కేర్ సిబ్బంది దమయంతి, విహాన్ సిబ్బంది పూర్ణిమ, లింక్ వర్కర్ రోజా, పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయం వద్ద పెట్రోల్ పోసుకున్న యువతి మృతి

### ఒంగోలులో రేపు యశోద అంత్యక్రియలు

### కారకుడైన ముత్తయ్యను అరెస్ట్ చెయ్యాలి

### దళిత నేత నీలం నాగేంద్రం డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 15)

ఈనెల 11వ తేదీన ఎస్పీ కార్యాలయం బయట పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న కర్ణాటక యువతి ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతు శుక్రవారం ఉదయం మరణించింది. యశోద చౌహన్ అనే బంజారా అను (ఎస్టీ) కులానికి చెందిన యశోద అను యువతిని మోసగించి ఆమె చావుకి కారకుడైన ముత్తయ్యను అరెస్ట్ చెయ్యాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం డిమాండ్ చేసారు. గవర్నమెంట్ హాస్పిటల్ లో యశోద చికిత్స పొదుతున్నప్పుడు ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి సదరు డాక్టర్ లను కలసి మాట్లాడారు 90 శాతం కాలిన గాయాలు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ క్రమంలో ముత్తయ్య చేతిలో మోసపోయిన యోశోద చౌహన్ అను 25సంవత్సరాల యువతి గవర్నమెంట్ హాస్పిటల్ లో మరణించి అనాధ శవంగా మారింది. యశోద ఒంగోలు లో పెట్రోల్ పోసుకున్న విషయాన్నీ తాలూకా %ఎఱ% అజయ్ కుమార్ కర్ణాటక లోని వాళ్ళ బంధువులకి వెంటనే తెలియజేసారు. వారు రావటానికి నిరాకరించారు. అయినా పోలీస్ అధికారుల విజ్ఞప్తి తో గవర్నమెంట్ హాస్పిటల్ కు వచ్చి చస్తే పడేయండి శవాన్ని కూడా చూడము తీసుకెళ్ళము అని వారి బంధువులు వెళ్లిపోయారు. ఈక్రమంలో కర్ణాటక కు చెందిన యశోద అనాధ శవంగా గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురిలో ఉంది. సమయం మించిపోయిందని డాక్టర్ లు పోస్ట్ మార్టం చెయ్యలేదు. శుక్రవారం మధ్యాహ్నం తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు తహశీల్దార్ వాసు ఆధ్వర్యంలో దళిత నాయకులు నీలం నాగేంద్రం, దార అంజయ్య, మాల వేదిక న్యాయవాది చేబ్రోలు సుజన్ రాజ్, గిరిజన నాయకుడు గంటా సుబ్బారావు ఆధ్వర్యంలో శవ పంచనామా జరిగింది. ఈ సందర్బంగా నీలం నాగేంద్రం మాట్లాడుతూ కర్ణాటకకు చెందిన యువతిని వివాహమై 2 పిల్లలున్నా ముత్తయ్య ప్రేమ పేరుతో మోసం చేసి యశోదతో 2 సంవత్సరాల నుండి సహజీవనం చేసారన్నారు. ఒంగోలు సమతానగర్‌లో నివసిస్తూ టంగుటూరు మండలం ముసి నిడమానూరు వద్ద రొయ్యల చెరువు ఫ్యాక్టరిలో పనిచేసేదన్నారు. 40 రోజుల క్రితం ముత్తయ్య తనకు చేసిన మోసం గురించి ఒంగోలు మహిళా పోలీస్ స్టేషన్‌లో యశోద పిర్యాదు చేసింది. తనకు న్యాయం జరగకపోవటంతో ఎస్పీ కార్యాలయం ఎదుట గత సోమవారం పిర్యాదు చేసి బయటకు వచ్చి పెట్రోల్ పోసుకొని ఆత్మ హత్య ప్రయత్నం చేసి శుక్రవారం చనిపోయిందన్నారు. బంజారా యువతిని మోసం చేసి ఆమె చావుకి కారకుడైన ముత్తయ్యను అరెస్ట్ చేసి శిక్షించాలని దళిత నేత నీలం నాగేంద్రం డిమాండ్ చేసారు. యశోద అంత్యక్రియలు శనివారం ఉదయం 10 గంటలకు ఒంగోలు కమ్మపాలెం లోని స్మశానంలో జరుపుతామన్నారు. ఈ కార్యక్రమానికి మహిళా సంఘాలు, విప్లవ సంఘాలు, కుల సంఘాలు హాజరు కావలసిందిగా నీలం నాగేంద్రం విజ్ఞప్తి చేశారు.



## భీమవరం జడ్పీ హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 15)

మండల పరిధిలోని భీమవరం జడ్పీ హైస్కూల్లో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గౌరవనీయులు బండి సుబ్బారావు ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. బండి సుబ్బారావు గారి అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు బాలబాలికలు భారత స్వాతంత్ర సమరయోధుడు , స్వతంత్ర భారత మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు పండిట్ జవహర్లాల్ నెహ్రూ గురించి ఆయన దేశానికి చేసిన సేవలు గురించి మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులు జవహర్‌లాల్ నెహ్రూని స్ఫూర్తిగా తీసుకొని విద్యలో మరింతగా రాణించి ఉన్నత స్థాయికి చేరుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని విద్యార్థులకు ఉద్బోధించారు. అనంతరం విద్యార్థులు ఉల్లాసభరితమైన వాతావరణంలో చక్కని సాంస్కృతిక కార్యక్రమాలను మరియు విచిత్ర వేషధారణను ప్రదర్శించారు. పోటీలలో గెలిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు మంచి బహుమతులను అందజేశారు. పాఠశాలలో జరిగిన చిల్డ్రన్స్ డే కార్యక్రమాన్ని మొత్తాన్ని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా నిర్వహించారు దానిలో భాగంగా విద్యార్థులకు ఎండీఎంతో పాటు ప్రత్యేకమైన విందు భోజనాన్ని, స్వీటు హాట్ లను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, అనూక్, అభిషేక్, మస్తాన్ వలి, హేమలత, చిట్టిబాబు, సుబ్బరావు సిబ్బంది బుజ్జయ్య పాల్గొనగా కార్యక్రమాన్ని మేడికొండ భాస్కరరావు పర్యవేక్షించారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 15)

మండల కేంద్రమైన ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున విద్యార్థులు మొక్కలకు పాదులు చేయుట, పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించే క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ గారపాటి గోపీ చంద్ ప్రకాష్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళపై దాడికి పాల్పడిన తాగుబోతు!

### కేసు నమోదు చేసిన పోలీసులు

### రిమాండ్ కు తరలిస్తున్నట్లు వెల్లడి






(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, నవంబర్ 15)

ఓ తాగుబోతు మహిళ కండక్టర్ పై దాడి చేసిన ఘటన శుక్రవారం జరుగుమల్లి మండలం కామేపల్లిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మద్యం మత్తులో ప్రత్తిపాటి హరిబాబు ఈ ఘటనకి పాల్పడినట్లు సీఐ తెలిపారు. మహిళ బస్ కండక్టర్, డ్రైవర్ పై హరిబాబు దాడికి పాల్పడినట్లు చెప్పారు. దీంతోపాటు కామేపల్లి ప్రభుత్వ వైద్యశాలలో పలు వస్తువులను దాడి చేసి ధ్వంసం చేసినట్లు తమకి ఫిర్యాదు అందిందని తెలిపారు. ఇరువురి ఫిర్యాదుల మేరకు హరిబాబును అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని తదుపరి రిమాండ్ కు తరలిస్తున్నట్లు సీఐహాజరత్తయ్యతెలిపారు. లా అండ్ ఆర్డర్ ను అతిక్రమిస్తే ఏ స్థాయి వ్యక్తినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గాయపడిన మహిళా కండక్టర్ కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది! గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు కొత్తపట్నం మండలం లోని ఎన్టీఆర్ కాలని లో ఇళ్లల్లోకి చేరిన వర్షం నీరు ఎక్కడ చూసినా రోడ్డుపై వర్షపు నీరు నిలవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అక్కడ నివసించే స్థానికులు, వర్షపు నీరు ఇంట్లోకి రావడంతో ఇళ్లల్లోనే సామాగ్రి తడవడం జరిగింది.

## టీడీపీ కార్యకర్త సిలార్ సాహెబ్ మృతి

### నివాళులర్పించిన ఇంఛార్జి ఎరిక్షన్ బాబు




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 15)

యర్రగొండపాలెం పట్టణ టీడీపీ సీనియర్ కార్యకర్త శిలార్ సాహెబ్ ఆకస్మిక మృతికి చింతిస్తూ వారి స్వగృహం వద్ద వారి భౌతికకాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు యర్రగొండపాలెం టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కి శిలార్ సాహెబ్ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, టీడీపీ కూటమి నాయకులు శిలార్ సాహెబ్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కామేపల్లి వెంకటేశ్వర్లు, చేదూరి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 15)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం శుక్రవారం భక్తుల రద్దీతో ఆధ్యాత్మిక శోభతో ఆలయ అర్చకులు వేద పండితుల సుస్వర వేద నాద ఘోషలతో పులకించింది. లోక రక్షకుడు భక్త జన కల్ప వృక్షమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి భక్తులు భక్తితో నమస్కరించారు. కార్తీక మాస ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ఉదయం ఆలయ నిర్వాహకులు, ఆలయ అర్చకులు, వేద పండితులు, వైఖానస ఆగమ వేదశాస్త్ర ప్రవీణులు పరాంకుశం సీతా రామాచార్యులు బృందం ఆధ్వర్యంలో శుక్ర వారం ఉదయం శ్రీవారికి అష్టోత్తర శత సహస్ర కలశాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం కార్తీక పున్నమి సందర్భంగా శ్రీగిరి ఆలయంలో సహస్ర దీపోత్సవం కార్యక్రమాన్ని భక్త జన నయనానందకరంగా నిర్వహించారు, శ్రీవారి తిరు నామాలు శంఖు చక్రాల ఆకృతిలో కార్తీక దీపాలను వెలిగించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణా రావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి కార్యక్రమాలను పర్యవేక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అంద చేసారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

వృత్తి పట్ల అంకిత భావం,

రెవిన్యూ వ్యవస్థలో క్లిష్టతరమైన పనిని సుసాధ్యం చేయడం ఆయన నైజం

ప్రజా సమస్యలు, భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు చేరువవుతున్న

సూళ్లూరుపేట తాసిల్దార్ ఎస్‌వి నరసింహారావు



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్, నవంబర్ 15)**

రెవిన్యూ వవస్థలో తాసిల్దార్ ఉద్యగం అంటేనే కత్తిమీద సాము వంటిది. సవాళ్లతో కూడుకున్న డిపార్టుమెంటు, ప్రజలు, విద్యార్థులు, సర్టిఫికేట్లు దగ్గర నుంచి పట్టాదారు పాసు పుస్తకాలు జారీవరకు ప్రధానంగా భూసమస్యలు కలెక్టర్, జాయింట్ కలెక్టరు, ఆర్డీవో అధికారుల కనుసన్నల్లో పరిపాలన చేయాలి. ప్రధానంగా రాజకీయ ఒత్తిళ్ళు, ఆఫీసు సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రజల అభిష్టం మేరకు పరిపాలన చేస్తేనే జిల్లాస్థాయి అధికారులు, మండల ప్రజలు మన్ననలను పొందుతారు. ప్రజలు అభీష్టం మేరకు నిర్వహిస్తున్న అధికారే సూళ్లూరుపేట తహశిల్దారు యస్. వి. నరసింహారావు.

**భూ సమస్యల పరిష్కారం దిశగా**

సూళ్ళారుపేట నియోజకవర్గ కేంద్రం. ఇక్కడ తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించినప్పుడు నుంచి ప్రధానంగా భూ సమస్యలైన ముటేషన్, పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు, విద్యార్థి సర్టిఫికెట్లు మంజూరు, వంటివి తక్షణం వారిపెట్టుకున్న అర్జీలకు తక్షణ పరిష్కారం చూపుతూ, విధుల్లో అలసత్వం ప్రదర్శించవద్దు అంటూనే ప్రజల సమస్యలు పరిష్కారానికి తహసిల్దార్ నరసింహారావు స్పందిస్తున్నారు. కిందిస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ సచివాలయాల్లో గ్రామ రెవెన్యూ అధికారి ఉన్నారా, భూ సమస్యలపై ఎన్ని అర్జీలు వస్తున్నాయని, వచ్చిన అర్జీలు ఎన్ని పరిష్కరించారో తెలపాలని, వీఆర్వోలను హడలెత్తిస్తున్నారు. భూ సమస్యలపై ప్రజలు అర్జీలు పెట్టుకుంటే వారికి రసీదు ఇచ్చి సమాచారం అందించాలని వీఆర్వోలకు సూచిస్తున్నారు. ప్రజా సమస్యల పట్ల అలసత్వం ప్రదర్శించవద్దని ప్రజలకు సేవ చేస్తేనే వారి మనసుల్లో స్థానం ఉంటుందని ఉద్బోధిస్తున్నారు.

**వృత్తి పట్ల అంకితభావం అవసరం**

వృత్తినే దైవంగా భావించి ప్రజలకు చేసినప్పుడు ప్రతి ఉద్యోగికి ఆత్మ సంతృప్తి కలుగుతుందని ప్రభుత్వ కొలువులు కొందరికి మాత్రమే దక్కుతుందని, డిగ్రీలు ఇతర ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ కొలువులు దొరక్క ప్రైవేటు కొలువుల్లో ఉన్న, ప్రభుత్వ కొలువు అనేది దేవుడు ఇచ్చిన వరంగా భావించినప్పుడే మనం చేస్తున్న వృత్తికి న్యాయం చేసినప్పుడు మనకు ఆత్మసంతృప్తి కలుగుతుందని ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేస్తేనే బాగుంటుందని తాసిల్దార్ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

**మాటలు కాదు చేతల్లో చూపాలి**

అంకితభావం వృత్తి పట్ల నిజాయితీ ఎప్పటి పనిని అప్పుడే పరిష్కరిస్తూ ముందుకు వెళితే ప్రభుత్వ కొలువులు సులభమేనని కొందరు అధికారులు చేయలేమని ఇది సమంజసం కాదని, వృత్తిపట్ల ధైర్యం అంకితభావం ఉంటే ఎంతటి పనినైనా అలవోకగా చేదించవచ్చన్నారు. కొందరు మాటలతో మాయాజాలం చేయాలనుకుంటే ప్రభుత్వ ఉద్యోగం చేయలేమని చేతల్లో పనితీరు కనబరిస్తేనే ఇటు ఉన్నతాధికారులు, అటు ప్రజల మన్ననలు పొందడం అంతకంటే వృత్తి పట్ల ఆత్మసంతృప్తి కలిగినప్పుడే అందరి ఆశీస్సులు ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉంటాయని తన మనసులో మాటను తెలిపారు.

## పోలీసుల ఆంక్షలు పట్టించుకోని గోవుల యజమానులు





**(షణ్ముఖ వెలుగు కంభం నవంబర్ 15)**

కంభం పట్టణంలోని సినిమాహాలు సెంటర్ ఎప్పుడూ ప్రయాణికులతో స్థానిక ప్రజలతో రద్దీగా ఉండే ప్రదేశం. నిత్యం వాహనాలు తిరుగుతూ ఉండే రహదారిలో గోవులను రోడ్లపై వదిలేసిన యజమానులు. పోలీసులు ఎన్నిసార్లు గోవులను రోడ్లపై వదలకూడదు అని దీనివలన ట్రాఫిక్ అంతరాయము కలుగుతుందని ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పినా ఏమీ పట్టనట్టు రోడ్లపై యాదేచ్ఛగా వదిలేస్తున్నారు. చివరికి పోలీసులు మీరు మీ గోవులను వెంటనే తీసుకెళ్లకపోతే మీపై చర్యలు తీసుకుంటామని అలాగే గోవులను తీసుకొని వెళ్లి గోశాలలలో వదిలేస్తామని చెప్పినా ప్రయోజనం లేకుండా పోతుంది. వాహనాలను తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నాయని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని సంభంధిత అధికారులు జోక్యం చేసుకొని వెంటనే గోవులను రోడ్లపై కాకుండా వేరే ప్రదేశాలలో వేదిలేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ వర్థంతి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 15)**

సూపర్ స్టార్ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఒంగోలు సీవీన్ రీడింగ్ రూమ్ లో ఘనంగా నట శేఖర కృష్ణ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణ అభిమానులు, వివిధ సాహిత్య, కళా కారుల సంఘాల ప్రతినిధులు పాల్గొని కృష్ణ సేవలను కొనియాడారు కవి, రచయిత కుర్రా ప్రసాద్ మాట్లాడుతూ సూపర్ స్టార్ కృష్ణ అనేకవిదాలుగా ప్రజలకు అవసరమైనప్పుడు సేవలు అందించరని గుర్తుశారు. ఈ కార్యక్రమానికి కవి ,రచయిత, వ్యక్తిత్వ వికాసకులు సూపర్ స్టార్ కృష్ణ పరిషత్ అధ్యక్షులు జాలాది మోహన్ ఆధ్వర్యంలో జరిగింది రంగభూమి కళాకారుల సంగం నాయకులు దేనువకొండ సుబ్బయ్య, అంగలకుర్తి ప్రసాద్ ఉపాఖజానాధికారి షేక్ అబ్దుల్ కాదర్,గిరిజన ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు గంట సుబ్బారావు,ప్రిన్సిపాల్ ఐ నరసింహం మీడిదొడ్డి చంద్రశేఖర్, పరుచూరి నాగేంద్రం, గర్నేపూడి యోబు, కనపర్తి జాన్, యేండ్లురి నాగేశ్వరరావు, పాలేటి కోటేశ్వరరావు పాల్గొని కృష్ణకు నివాళులు అర్పించారు.

## మాదిగ కార్పొరేషన్‌లో మాదిగేతరులకు చోటు కల్పించడమా..?

భగ్గు మంటున్న మాదిగలు

మాదిగల రిజర్వేషన్లు మరొకరికి కేటాయించటం పై

ముఖ్యమంత్రి పునరా ఆలోచన చేయాలి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 15)**

రాష్ట్రప్రభుత్వం మాదిగ సంక్షేమ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్, డైరెక్టర్ల కేటాయింపులో మాదిగేతరులకు చోటుకల్పించడం దుర్మార్గమైన చర్య అని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. ఇటీవల రాష్ట్ర మాదిగ సంక్షేమ కార్పోరేషన్‌కు చైర్మన్, డైరెక్టర్లును కేటాయించారు. డైరెక్టర్ల కేటాయింపులో విశాఖపట్నం ఉత్తరం నియోజకవర్గం నుండి బొమ్మన సుజాతను డైరెక్టర్‌గా నియామకం చేపట్టారు. ఈమె తండ్రి కాపు కులస్తుడు, తల్లి మాల కులస్తురాలు. వీరిద్దరకి పుట్టిన బొమ్మల సుజాత కాపుకులం. తన చదువు సర్టిఫికెట్‌తో పాటు సమాజంలో కాపుగానే చెలామణిలో ఉంది. సుజాత మాదిగ కులస్తుడైన ఈతపాకల ఈశ్వర్‌రావుని వివాహం చేసుకుని భర్త కులమైన మాదిగ కులం కోటాలో మాదిగకార్పొరేషన్ డైరెక్టర్ నియామకంపట్ల విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని మాదిగ కులస్తులందరూ ఆందోళనబాట పట్టారన్నారు. మాదిగలకి రావాల్సిన రిజర్వేషన్లను వేరొక కులం వారు పొందటం దుర్మార్గమని, దీని పైన సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని సుజన్ మాదిగ తెలిపారు.

## 46వ డివిజన్‌లో టీడీపీ సభ్యత్వ నమోదు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 15)**

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు ఒంగోలు నగరంలోని 46 వ డివిజన్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి టిడిపి సభ్యత్వం నమోదు చేసుకోమని కోరి వాళ్ళ ఇష్టంతో సభ్యత్వాన్ని నమోదు చేశారు. టిడిపి సభ్యత్వం తీసుకోవడం వల్ల ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వాళ్ళకి టిడిపి పార్టీ ద్వారా రూ.5 లక్షల ఇన్సూరెన్స్‌ను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బొడ్డపాటి వెంకట్, డివిజన్ అధ్యక్షులు ఏలూరి రవి, కుమార్, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు షేక్. ఖాజా, మస్తాన్, తుమాటి వేణు, తదితరులు పాల్గొన్నారు.





## తిరుమలగిరి చెంచు కాలనీలో బీర్సా ముండా జన్మదినం

ముఖ్య అతిథులుగా ఈవోఆర్‌డి రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ అరుణ భాయ్







**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 15)**

పట్టణంలోని తిరుమలగిరి చెంచు కాలనీలో భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర సమరయోధుడు, జానపద నాయకుడు బీర్సా ముండా 149 వ జయంతి సందర్భంగా గ్రామ అభివృద్ధి అవగాహన సదస్సు సర్పంచ్ అధ్యక్షతన, ఈఓఆర్‌డి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల ఆత్మగౌరవ దినోత్సవంగా ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, జానపద నాయకుడు బీర్సా ముండా జన్మదినాన్ని జరుపుకోవటం సంతోషించదగ్గ విషయం. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి చెంచు కాలనీకి సంబంధించి ఇల్లు లేని వాళ్లకు ఇల్లు నిర్మించుకోవడానికి, కరువు పనికి సంబంధించి, రోడ్లు సైడు కాలువలకు, మరియు మరుగుదొడ్లకు సంబంధించిన విషయాలు కాలనీ అభివృద్ధి కోసం, కాలనీ ప్రజలతో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ బాయ్, ఈఓఆర్‌డి రాజశేఖర్‌రెడ్డి, తిరుమలగిరి గిరిజన నాయకులు వీరయ్య, వెంకటేశ్వర్లు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## తూమాడు పంచాయతీలో అక్రమాలపై ఫిర్యాదు

పిర్యాదుని తొక్కిపెడుతున్న డిపిఓ కార్యాలయ అధికారులు

నేడు పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజకు ఫిర్యాదు

తూమాడు పంచాయతీ సర్పంచ్ చెక్ పవర్‌ను

రద్దు చేయాలని కోరిన మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి

డిపిఓ ఆఫీస్ డిప్యూటేషన్ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని కోరిన న్యాయవాది

సామాజిక కార్యకర్త సంజీవరెడ్డి

పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి అక్రమాల పై మాజీ సర్పంచ్ ఫిర్యాదు



**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, నవంబర్ 15)**

మండల పరిధిలోని తుమాడు గ్రామపంచాయతీలో గత మూడు సంవత్సరాల నుంచి నిబంధనలను తుంగలో తొక్కి తప్పుడు బిల్లులు చూపి కొనుగోళ్లు చేసినట్లు నిబంధనలకు విరుద్ధంగా నిధులను సొంత ఖాతాలకు మళ్లించటం చేసిన పంచాయతీ కార్యదర్శి మౌనిక అక్రమ ఆస్తులు కూడా పెట్టిందని ఫిర్యాదు రావడంతో దానిపై విచారణ జరుపుతున్న అధికారులపై రాజకీయ నాయకుల ఒత్తిడితో, విచారణ నత్తనడక సాగుతుండటంపై పిర్యాదు దారులు నేడు పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజకు ఫిర్యాదు చేయటం చేశారు. తుమాడు గ్రామపంచాయతీలో గత మూడు సంవత్సరాల నుంచి నిబంధనల కు విరుద్ధంగా జీతభత్యాలు డ్రా చేసినప్పటికీ, గతంలోపనిచేసిన జిల్లా పంచాయతీ అధికారి మరియు డిప్యూటేషన్ తో జిల్లా ఆఫీసులో పాతుకుపోయిన డిప్యూటేషన్ రాయుళ్లు, తుమాడు సర్పంచికి పూర్తిగా సహకరించి ఎటువంటి చర్యలు లేకుండా తొక్కిపెట్టారు. అని మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదులో తెలిపారు. తుమాడు మాజీ సర్పంచి కే శ్రీనివాసరెడ్డి తాజాగా, తన ఫిర్యాదులో పంచాయతీలో తప్పుడు బిల్లులతో బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్, విద్యుత్ సామాగ్రి కొనుగోలు చేసినట్టు ఆధారాలతో సహా ఆడిట్ నివేదికల ద్వారా వివరించినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి సిఎంఎఫ్ఎస్ లో నుంచి తన వ్యక్తిగత ఖాతాలోకి నిధులు మళ్లించుకున్నట్టుగా ఆడిట్ నివేదిక గుర్తించింది. వీటితోపాటు పన్ను వసూళ్లకు సంబంధించిన రసీదులు బుక్కులు కానీ డిమాండ్ బుక్కులు కానీ లేకుండానే ఎంత వసూలు చేస్తున్నారో ఎంత జమ చేస్తున్నారో అర్థం కావటం లేదని ఆడిట్ వారు తన నివేదికలో పేర్కొన్నట్టుగా మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. గత రెండు సంవత్సరాల నుంచి ఒక్కసారైనా గ్రామసభ నిర్వహించలేదని ఇది పంచాయతీరాజ్ చట్ట నిబంధనల విరుద్ధమని, బడ్జెట్, సాధారణ నిధుల వినియోగానికి పంచాయతీ ఆమోదం లేదని, ఆమోదం లేకుండా నిధులు ఖర్చు పెట్టడం పంచాయతీరాజ్ చట్టం విరుద్ధం కాబట్టి తక్షణమే తుమాడు పంచాయతీ సర్పంచ్ చెక్ పవర్ ను రద్దు చేయాలని, అలాగే రికార్డులు తారుమారు చేయకుండా తక్షణమే సెక్రటరీని సస్పెండ్ చేసి రికార్డులు స్వాధీనం చేసుకోవాలని ఒత్తిడి లొంగకుండా విచారణ జరిపి పంచాయితీ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై కేసులు నమోదు చేసి ప్రస్తుత పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ను ఆశిస్తున్నట్టు, పంచాయతీరాజ్ చట్టం స్ఫూర్తిని పెంపొందించాలని మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి కోరారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 15)**

పవిత్రమైన కార్తీక మాసంలో ప్రజలందరి జీవితాల్లో క్రొత్త వెలుగులు నింపాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం కనిగిరి పట్టణంలోని శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా కనిగిరి పట్టణ ప్రజలందరూ ఆ పరమ శివుడు సకల సౌభాగ్యలతో ఆయురా రోగ్యాలతో సుఖ సంతోశాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజేత కళాశాల అధినేత అరునోధర్ చెంచులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మారోగిన శివనామస్మరణం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 15)
కార్తీకమాసంలో విశేషమైనది పౌర్ణమి, విశేషంగా భక్తులు భక్తిపరవశ్యంతో మైమరిచిపోయారు. కార్తీక పౌర్ణమి పర్వ దినాన్ని పురస్కరించుకుని ఈరోజు వేకువజామున నుంచి కొత్తపట్నంలోని సముద్రం తీరం వద్ద ఇసుకతో చేసిన సైకత లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పౌర్ణాన్ని త్రిపుర పౌర్ణమి అని కూడా అంటారు. కొత్తపట్నం సముద్ర తీరం వద్ద భక్తులతో కిటకిటలాడిపోయింది. భక్తులు దూర ప్రాంతాల నుంచి వచ్చి పుణ్యస్నానాలు ఆచిరించారు. సముద్ర తీరం వద్ద భక్తులు ఇసుకతో సైకత లింగాలను ఏర్పాటు చేసుకుని దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. సముద్ర స్నానాలు ఆచరించిన అనంతరం శివనామ స్మరణతో ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.





















## 71వ ఆంధ్ర అంతర్ జిల్లాల సీనియర్ కబడ్డీ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 15)



సూదనగుంట ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూదనగుంట కోటయ్య చౌదరి, ఆదిలక్ష్మి మెమోరియల్ 71 వ సీనియర్ అంతర్ జిల్లాల పురుషులు, మహిళల కబడ్డీ పోటీల పోస్టర్‌ను శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పోటీలు డిసెంబర్ 5 నుంచి 8 వరకు ప్రకాశం జిల్లా సంతనూతలపాడులోని సూదనగుంట కోటయ్య చౌదరి స్కూలు ప్రాంగణంలో ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుండి 9 గంటల వరకు ఫ్లడ్ లైట్ల వెలుగులో జరుగుతాయన్నారు. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ జిల్లాల నుండి 13 పురుషులు, 13 మహిళల జట్లు పాల్గొననున్నాయని తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొనే జట్లకి సూదనగుంట ఫౌండేషన్ వారు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించనున్నారన్నారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన పురుషులు, మహిళా క్రీడాకారులను జాతీయస్థాయిలో జరిగే ఆంధ్ర కబడ్డీ జట్టుకు ఎంపిక చేస్తారని తెలిపారు. అలాగే త్వరలో జరగనున్న తెలుగు కబడ్డీ ప్రీమియం లీగ్ కు కూడా ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేస్తారని తెలిపారు.

## అన్నదానానికి 13 క్వింటాళ్ళ బియ్యం అందించిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్




(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 15)
పొదిలిలో శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శివాలయం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమానికి 13 క్వింటాళ్ళ బియ్యంను టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు) అందజేశారు. అనంతరం వరికుంట్ల అనిల్ కుటుంబ సమేతంగా శ్రీ నిర్మా మహేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా అనీల్ మాట్లాడుతూ మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి సాధించాలని నిర్మమహేశ్వరుని వేడుకున్నట్లు తెలిపారు. అన్నదానం భారీగా బియ్యం అందించిన వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులను పట్టణ ప్రజలు, భక్తులు ప్రశంసించారు.

## బంగారు బాల్యం కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 15)
కంభం పట్టణం లోని బిసి గర్ల్స్ హాస్టల్‌లో శుక్రవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో బంగారు బాల్యం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కంభం ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ, కంభం జడ్పీటీసీ కొత్తపల్లి జ్యోతి పాల్గొని ప్రసంగించారు. అనంతరం అంగన్వాడీ సూపర్ వైజర్ చెంచులక్ష్మి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, బాలబాలికలు, సచివాలయం సిబ్బంది చేత అందరూ బంగారు బాల్యాన్ని కాపాడుకుందామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ పార్వతి, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ జమీల, మహిళా పోలీస్ శైలజ, అంగన్వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, శ్రీదేవి, బివి లక్ష్మి, బాలబాలికలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 19న లిక్కర్ డిపోలో వేలం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 15)
మార్కాపురం లిక్కర్ డిపో పరిధి లో ఇటీవల వరకు నడచిన ప్రభుత్వ మద్య దుకాణాల్లో వినియోగించిన 101 ఫ్రీజర్లు, 101 ఇన్వెర్టర్ కం బ్యాటరీలు, 98 క్యాష్ చెస్ట్ లు, 148 స్కానర్ లు, 134 క్యాష్ కౌటింగ్ యంత్రాలు, వేలం వేయనున్నట్లు డిపో మేనేజర్ ఎమ్. రాధా కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపినారు. డిపో గోడౌన్ నందు వచ్చే 19 వ తేదీ మంగళ వారం ఉదయం 11 గంటలకు వేలం జరుగుతుంది అని తెలిపినారు. ఒక్కో ఫ్రీజర్ రు.22,680, ఒక్కో ఇన్వెర్టర్ రూ.18,630 క్యాష్ చెస్ట్ ఒక్కో దానికి రూ.6,120, ఒక్కో స్కానర్ కు రూ.3,400, ఒక్కో క్యాష్ కౌటింగ్ యంత్రానికి రూ.810 ధరలు నిర్ణయించారు. వీటికి అదనంగా 18 శాతం పన్ను కూడా చెల్లించాల్సి ఉంటుందని, ఆసక్తి ఉన్నవారు నేరుగా డిపో వద్ద రూ.5000 డిపాజిట్ కట్టి పాల్గొనవలసిందిగా కోరారు. హెచ్చు పాటదారునికి తప్ప మిగతావారికి వేలము ముగిసిన వెంటనే డిపాజిట్ రుసుము రూ.5,000 తిరిగి ఇవ్వబడును.

## ఇళ్లల్లోకి చేరిన నీరు ఇబ్బందులు పడుతున్న ప్రజానీకం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 15)
గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు కొత్తపట్నం మండలంలోని ఎన్టీఆర్ కాలనిలోని ఇళ్లల్లోకి వర్షం నీరు భారీగా చేరింది. ఏ వీధి చూసినా వర్షపు నీరే కనిపిస్తుంది. నడిచేందుకు కూడా వీలు లేకుండా రోడ్డుపైన నీరు ఉండడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు ఇండ్లలోకి చేరడంతో సామాన్లు కూడా తడిచిపోయాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.







On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# 3వేల మంది భక్తులకు అన్నదానం చేసిన గొట్టిపాటి ఝాన్సీ..!





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 15)

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలో వేంచేసియున్న గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సతీమణి గొట్టిపాటి ఝాన్సీ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు భోజనాన్ని స్వయంగా వడ్డించి అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా నేతలు కరిముల్లా, బలరామిరెడ్డి, మీరావలి, మౌలాలి, బడావలి, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

# వైసీపీ అధినేతను కలిసిన యువ నాయకుడు వెంకటరత్నం



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 15)

తాడేపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని యర్రగొండపాలెం శాసనసభ్యులు, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కొలుకుల వైసీపీ యువ నాయకుడు బరిగెల వెంకట రత్నం మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# శాఖ గ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 15)

మండల కేంద్రమైన ఉలవపాడు గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పాఠశాల విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. ఇందులో మొత్తం 5 స్కూల్స్ విద్యార్థులు కలిపి 66 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన విజేతలకు వారోత్సవాల ముగింపు రోజున అనగా 20వ తేదీన బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పోటీలకు ఎక్కువ మంది విద్యార్థులను పంపి సహకరిస్తున్న స్కూల్ యాజమాన్యాలకు గ్రంథపాలకుడు డి కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలంటూ వినతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 15)

ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యేలు, మంత్రులు అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల ఆఫీసుల్లో వినతి పత్రాలు అందజేశారు. అందులో భాగంగా ఒంగోలుకు సంబంధించి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావుకు వారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, జిల్లా కోశాధికారి కెవి సుబ్బమ్మ, ఒంగోలు ప్రాజెక్టు అధ్యక్షులు జె పద్మావతి, పాల్గొన్నారు.

# ఒకటో డివిజన్‌లో పర్యటించిన కమిషనర్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 15)

ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కె వెంకటేశ్వరరావు శుక్రవారం శానిటరీ 1వ డివిజన్ పరిధిలో గల అద్దంకి బస్టాండ్ సెంటర్, గుంటూరు రోడ్‌లో వాన నీరు రోడ్ మీద నిలవటానికి అవకాశం గల ప్రాంతాల్లో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా గుంటూరు రోడ్‌లో కుడి వైపున గల ప్రధాన కాలువ పూడిక తీత పనులను పరిశీలించి, ఇప్పటివరకు తీసిన పూడికను వెంటనే రోడ్ మీద నుంచి తొలగించాలని సానిటరీ ఇన్స్పెక్టర్‌లకి ఆదేశాలు ఇచ్చారు. అలాగే మిగిలిన కాలువ పూడికతీత పనులను ఆపకుండా కొనసాగించాలి అని సానిటరీ ఇన్స్పెక్టర్ కి సూచించారు. తరువాత కుడి ప్రధాన కాలువ, పోతురాజు కాలువకు అనుసంధానము అయ్యే ప్రాంతంలో ముందు నుంచి ఉన్న పైప్ లైన్ తీసివేసి కొల్వర్ట్ నిర్మాణం చేపట్టాలి అని ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. ఆ తరువాత గుంటూరు రోడ్ ఎడమ వైపు గల ప్రధానకాలువను కమీషనర్ పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా, ఎడమ కాలువ మీద ఎక్కడ కూడా పూడిక తీత తీసివేసి పనులను చేపట్టే విధము లేకుండా ఆక్రమణలు ఉండటం గుర్తించి, వాటిని వెంటనే తొలగించాలి అని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఇందులో భాగంగా, ఇస్మాయిల్ హెూటల్ కాలువను పూర్తిగా ఆక్రమించటం గమనించి, వెంటనే ఆ ఆక్రమణలు తీసివేయాలి అని హెూటల్ యాజమాన్యం కి తెలిపారు. అలానే కాలువలో పూడిక తీత తేసేవిదంగా సానిటరీ విభాగంతో కలిసి కాలువ మీద ఉన్న కాంక్రీట్ కట్టడాలను తొలగించాలి అని ఇంజనీరింగ్ సిబ్బందికి, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. నగరంలో ఎక్కడైనా కూడా విగ్రహాలకు ఫ్లెక్సీలు పెట్టకూడదు అని దీనిని ప్రజలు గమనించి సహకరించాలి అని కమీషనర్ ప్రజలను కోరారు. అలానే ఒంగోలు నగరంలో గోడలపైన, డివైడర్ల పైన పేపర్ స్టికర్స్ అతికిస్తున్నారు అని, ఇక మీదట ఇలా అతికించినవారికి జరిమానా వేయటం జరుగుతుంది అని కమీషనర్ తెలిపారు. శనివారం పర్యటనలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కె వెంకటేశ్వరరావు, ఎంఈ చంద్రయ్య, డిఈఈ పద్మజ, డిఈఈ అనిల్, టిపిఓ బాబురావు, టిపిఎస్ శివ ప్రసాద్, నారాయణ, సానిటరీ ఇన్స్పెక్టర్ మిరియం శ్రీనివాసరావు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# భైరవకోనను సందర్శించిన కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల

(షణ్ముఖ వెలుగు, సిఎస్‌పురం, నవంబర్ 15)

కార్తీక పౌర్ణమి సందర్భంగా భైరవకోనను కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా రెడ్డి, యాదవుల అన్నదాన సత్రాలలో వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. సియస్‌పురం మండలంలో వెలిసిన ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన భైరవకోనలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ త్రిముఖ దుర్గాంబ అమ్మవారు కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామిలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదలు అందజేశారు. తదనంతరం కార్తీకమాసం సందర్భంగా రెడ్డి, యాదవులు వారి అన్నదాన సత్రాలలో ఏర్పాటు చేసిన వనభోజనాలు కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల నాయకులు గంగసాని హుస్సేన్ రెడ్డి, కనిగిరి జడ్పీటీసీ కస్తూరిరెడ్డి, సియస్ పురం మండలం వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, పాలకొల్లు మల్లికార్జునరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, గడ్డం రంగారెడ్డి, ఎంపీటీసీ ముడుమాల నారాయణరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, సిద్దు రమణారెడ్డి, మునగల నారాయణరెడ్డి, జాళ్లపాలెం సర్పంచ్ కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, పామూరు మండలం బూతు కన్వీనర్ అధ్యక్షులు గట్లా విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు అంబటి కొండారెడ్డి, బత్తుల కోటి, అద్దంకి రమణయ్య, చెవుల మధు, ధనంకుల నాగభూషణం, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, సంగటి మహేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జిగా శ్రీపతి సతీష్ నియామకం

## ప్రకటించిన పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, నవంబర్ 15)

కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా శ్రీపతి సతీష్ నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిలరెడ్డి శుక్రవారం ప్రకటించిన జాబితాలో ఆయన పేరుంది. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కొండేపి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. కొన్ని అనివార్య కారణాల వల్ల పోటీ చేయలేకపోయారు. కాంగ్రెస్ పార్టీలో జిల్లాలో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న శ్రీపతి కుటుంబం ఎప్పుడూ పార్టీకి విధేయత చూపుతూనే ఉంది. శ్రీపతి సతీష్ తండ్రి శ్రీపతి ప్రకాశం 46 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. శ్రీపతి సతీష్ విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నాడు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికలలో గెలిచారు. మూడు పర్యాయాలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా సేవలందించారు. ఈ సందర్భంగా శ్రీపతి సతీష్ మాట్లాడుతూ తనను ఇన్‌ఛార్జిగా నియమించిన పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పెద్దలు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కర్గే, సోనియా గాంధీ, యువనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్యం ఠాకూర్, రాష్ట్ర అగ్ర నాయకులు కొప్పుల రాజు, రఘువీరారెడ్డి, శైలజ నాథ్, గిడుగు రుద్రరాజు, సిరివెళ్ల ప్రసాద్, శ్రీపతి ప్రకాశం, తులసిరెడ్డి, ఈదా సుధాకర్‌రెడ్డి, ఎస్కే సైదా, సత్యేంద్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శివ జ్వాలా తోరణం కార్యక్రమంలో కందుల విఘ్నేష్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 15)

పొదిలి పట్టణంలోని శ్రీ నిర్మామహేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన శివ జ్వాలా తోరణం కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు కందుల విఘ్నేష్‌రెడ్డి వెలిగించి ప్రారంభించారు. ముందుగా ఆలయ అధికారులు, టీడీపీ నేతలు విఘ్నేష్‌రెడ్డికి సాదర స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నాయకులతో కలిసి జ్వాలా తోరణాన్ని వెలిగించారు. ముందుగా కందుల విఘ్నేష్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, మండల పార్టీ అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ కంకణాల రమేష్, సోమిశెట్టి చిరంజీవి, ఒగ్గు వెంకటరామయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, సామి రాజు, గునుపూడి మాధవి, ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.











